ప్రజాశక్తి
ఆదివారం 8 అక్టోబర్ 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

అంబేద్కర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో టిడిపి నాయకుల ప్రదర్శన

గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించాలి

టిడిపి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన

ప్రజాశక్తి-బాపట్ల

చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించి తిరుగులేదనుకుంటున్న గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరిపించే విధంగా వినూత్న రీతిలో కాంతితో క్రాంతి అనే కార్యక్రమాన్ని బాపట్ల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేసిన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించారు. పట్టణంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో చీకటిని తరిమికొట్టే క్రాంతి మొదలైందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును చీకటి చేసి.. ప్రజల కళ్లుగప్పి.. నిజాన్ని కప్పిపెట్టి చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించిన జగన్ ప్రభుత్వానికి చీకటి రోజులు ముంచుకొస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల్లో చీకటిని తరిమికొట్టే చైతన్యం మొదలైందని ధతరాష్ట్ర ప్రభుత్వం గుర్తించలేకపోతోందన్నారు. చీకటిని చీల్చుకొని వెలుగులు విరజిమ్ముతూ చంద్రబాబునాయుడు తిరిగి ప్రజాక్షేత్రంలో తమ సత్తా నిరూపించుకుంటారన్నారు. పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు పార్టీ నాయకులతో కలిసి నరేంద్రవర్మ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు కార్యక్రమంలో ఇనగంటి గాంధీ, రావి సుందరారెడ్డి, ఫరీద్ మస్తాన్, దయా బాబు, ఆంధ్రేయ, గొలపల శ్రీనివాసరావు, ఏపూరి భూపతిరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడేళ్లుగా ముందుకు కదలక..

- పూర్తి కాని జగనన్న కాలనీలు
- వాయిదాలు పడుతున్న కాలనీల ప్రారంభోత్సవాలు
- బాపట్ల జిల్లాలో మంజూరైన పక్కాగృహాలు 31,165..
- నేటికీ పునాదుల్లోనే మరో 11 వేల గృహాలు..

కొటిజేటి నగర్‌లో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'మనం కడుతుంది ఇళ్లు కాదు.. ఊళ్లు అనే నినాదంతో మూడేళ్ల క్రితం రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిన జగనన్న కాలనీల నిర్మాణాలు పలు కారణాలతో ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం మంజూరు చేసిన కాలనీలు అధికశాతం లబ్ధిదారులు ప్రస్తుతం ఉంటున్న ప్రాంతానికి దూరంగా ఉండటం, నిర్మాణ సామాగ్రి, రవాణా ఖర్చులు పెరగడం, ప్రభుత్వం గృహ నిర్మాణం కోసం ఇస్తున్న ఆర్థిక చేయూత సరిపోకపోవడం తదితర కారణాతో పక్కాగృహాల నిర్మాణాలు మందగొడిగా సాగుతున్నాయి. సదరు కాలనీల్లో రోడ్లు, నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం కూడా గృహ నిర్మాణాల జాప్యానికి కారణంగా ఉంది. దీంతో ఇప్పటికే పలు మార్లు జగనన్న కాలనీల ప్రారంభోత్సవాలు వాయిదా పడుతూ వచ్చాయి.

గత ఏడాది డిసెంబర్ 21న రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలు ప్రారంభించాలని అప్పట్లో నిర్ణయించారు. కానీ వాయిదా పడింది. ఈ ఏడాది ఆగస్టు 30న మరో ముహూర్తం నిర్ణయించారు. అది కూడా వాయిదా పడింది. తిరిగి ఈ నెలాఖరుకు రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీలను పెద్దఎత్తున ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడంతో అధికారులు, లబ్ధిదారులపై ఒత్తిడి పెంచారు. జిల్లా అధికారులు ప్రతి వారం సమీక్షలు చేస్తున్నారు. జగనన్న లేఅవుట్లలో జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ సూచనలు చేస్తున్నారు. అర్ధాంతరంగా నిలిచిన గహాల వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. గహనిర్మాణాలు మొదలు కాకపోవడంపై అధికారులు, సచివాలయాల సిబ్బందిని నిలదీస్తున్నారు. గహనిర్మాణాలకు అవసరమైన నిధులు, సామగ్రి, రుణసదుపాయం కల్పిస్తున్నప్పటికీ లబ్ధిదారులు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

గృహ నిర్మాణాల సమాచారం

జిల్లాలో మంజూరయిన గృహాలు	31,165
సొంత స్థలాల్లో గృహనిర్మాణాలు	7,373
జగనన్న కాలనీలు	289
పూర్తయిన గృహాలు	10,780
పునాది దశలో ఉన్నవి	10,275
పునాదులు వేసినవి	7,829
గోడల వరకు నిర్మించిన గృహాలు	1,438
శ్లాబు వేసినవి	588
నిర్మాణం ప్రారంభం కాని గృహాలు	255

నిర్మాణ భారం ఎక్కువై..

ప్రభుత్వం జగనన్న కాలనీలకు మంజూరు చేసిన స్థలాలు ఎక్కువగా వ్యవసాయ భూములు, లోతట్టు ప్రదేశంలో ఉన్నాయి. చాలా కాలనీలలో లబ్ధిదారులకు స్థలాలు కేటాయించి.. గృహాలు ▶ 3లో

ఆ ఓట్లు తొలగిస్తారా..ఉంచుతారా.?

- పర్చూరులో ఫారం-7 అక్రమ దరఖాస్తులపై త్రిసభ్య కమిటీ నివేదిక అనంతరం చర్యలు
- బతికి ఉన్నవారు కూడా చనిపోయినట్లుగా అర్జీలు
- కోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే ఏలూరి
- బెడిసికొడుతున్న అధికారపార్టీ నేతల యత్నాలు.!

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'అధికారం మనదే.. అధికారులు మనవాళ్లే.. మనం చెప్పినట్లు చేస్తారు.. గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి తక్కువ ఓట్లతోనే ఓడిపోయారు. రానున్న ఎన్నికల్లో గెలిచేందుకు టిడిపి సానుభూతిపరుల ఓట్లను గంపగుత్తగా తొలగిస్తే ఈ సారి పర్చూరు నుంచి వైసిపి అభ్యర్థి గెలుపు సులభమవుతుంది' అని ప్రణాళిక రచించిన అధికారపార్టీ నేతల ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. పర్చూరు నియోజకవర్గంలో వేలకొద్దీ దొంగ ఓట్లు ఉన్నాయని విస్తృత ప్రచారం చేసిన అధికారపార్టీ నేతలు ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా ఫారం-7 దరఖాస్తులు చేశారు. ఇక్కడ ఉండడం లేదని.. చనిపోయారని.. మొత్తంగా 14,500కు పైగా ఓట్ల తొలగింపునకు అక్రమంగా దరఖాస్తు చేశారు. అధికారపార్టీకి చెందిన 124 మంది ఒక్కొక్కరూ 20 నుంచి 200 వరకు ఓట్లకు పైగా తొలగించాలంటూ ఫారం-7 దరఖాస్తులు చేశారు. ఇలా దరఖాస్తు చేసే సందర్భంగా కొన్ని ఫారాల్లో వారు ఇక్కడ లేరని.. కొందరు చనిపోయారని దరఖాస్తుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో పర్చూరు నియోజకవర్గంలో ఫారం-7 దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు జరిపిన విచారణలో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. మార్టూరులోని ఓ కుటుంబంలోని మహిళ చనిపోయిందని, ఆమె భర్త స్థానికంగా నివాసం ఉండటం లేదని, ఆ రెండు ఓట్లు తొలగించాలని ఫారం-7 ద్వారా వచ్చిన దరఖాస్తుపై విచారణకు వెళ్లిన అధికారులకు తాము బతికే ఉన్నామని, ఇక్కడే ఉంటున్నామని చెప్పుకునే దుస్థితి తెచ్చారు. పర్చూరులో కూడా ఇలాంటి ఘటనలే వెలుగుచూశాయి.

భారీగా ఓట్ల తొలగింపునకు యత్నాలు జరుగుతున్నట్లు తేలడంతో తెలుగుదేశం శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, కోర్డులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును కాపాడాలని కోరారు. ఫారం-7 రగడ కోర్డు పరిధిలో చేరడంతో తమకు ఇబ్బందులు తప్పవని గ్రహించిన అధికారులు ఫారం-7 అక్రమ దరఖాస్తుదారులపై చర్యలు తీసుకుంటున్నామని కోర్టులో చెప్పుకోవడం కోసం 12 మందిపై ఫిర్యాదు చేసి.. పోలీసు కేసులు నమోదు చేశారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 100 మందికి పైగా ఫారం-7 ధరఖాస్తులు చేసినట్లు తెలుస్తోంది. కానీ ఇలా దరఖాస్తు చేసిన వారందరూ అధికారపార్టీకి చెందినవారు కావడంతో ఆయా మండలాల్లో ఉన్న రెవెన్యూ అధికారులు ఒత్తిడికి గురవుతున్నట్లు చెబుతున్నారు. వైసిపి నేతలు చెప్పినట్లు చేస్తే ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లఘించినట్లవుతుందని, ఇబ్బందులు పడతామన్న భయంతో ఉన్నారు. కానీ ఫారం-7 దరఖాస్తుల విచారణల్లో చూసీచూడనట్లు వెళ్లాలని వైసిపి నేతలు చెబుతున్నట్లు తెలుస్తోంది.

పర్చూరు నియోజకవర్గంలో ఫారం-7 దరఖాస్తుల విచారణ కోసం అన్ని మండలాల్లో ముగ్గురు సభ్యులతో కమిటీలు వేశారు. తహశీల్దార్, డిటి, బిఎల్ఒలు ▶ 3లో

ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు

నీళ్లు ఎప్పుడిస్తారో చెప్పాలి.?

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన మహిళలు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పీసీ కేశవరావు ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో ఖాళీ బిందెలతో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మున్సిపల్ కమిషనర్, మేనేజర్ ఎవరూ లేకపోవడంతో మున్సిపల్ ఛైర్మన్ వచ్చి సమస్యకు పరిష్కారం తెలియజేసే వరకు ఇక్కడే కూర్చుంటామని, పాలకులు, అధికారులు నీళ్ల ఎప్పుడిస్తారో చెప్పాలని నినాదాలు చేశారు. పోలీసులు ధర్నా విరమించుకోవాలని చెప్పగా తమ సమస్యలకు పరిష్కార మార్గం చెప్పేవరకు కదలబోమని మహిళలు తెగేసి చెప్పారు. దీంతో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ధర్నా ప్రదేశానికి వచ్చారు. వార్డులలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలిచిందని వాడుకకు, తాగటానికీ ఇబ్బంది పడాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకర్‌కు రూ.500 వెచ్చించలేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమస్యను దష్టికి తీసుకొపోతే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. సమస్యల పరిష్కారం కోసం ఇక్కడే ఉంటామని వంటావార్పు నిర్వహిస్తామని అవసరమైతే రోడ్డెక్కి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో ▶ 3లో

నాగులుప్పలపాడులో 'ఐక్యత విజయపథం'

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న మాజీ కలెక్టర్ విజయకుమార్

పేదరిక నిర్మూలన పేరుతో మాజీ కలెక్టరు జివిఎస్ఆర్కె విజయకుమార్ చేపట్టిన ఐక్యత విజయపథం పాదయాత్ర రెండో రోజైన శని వారం మండల కేంద్రమైన నాగులుప్పల పాడు గ్రామానికి మధ్యాహ్నం ఒంటిగంటకు చేరింది. పాదయాత్రను నాగులుప్పలపాడు గ్రామ అంబేద్కర్ నగరకు చెందిన మిషన్ అంబేద్కర్ గౌరవ అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్ అధ్యక్షులు గుంపుల సుబ్బారావు పంతులు ఉపాధ్యక్షులు దోనేం పూడి సుబ్బారాయుడు, కొల్లె ప్రతాప్, ఆడే శ్రీనివాస రావులు ఘనంగా స్వాగతం పలికారు. మిషన్ అంబేద్కర్ కమిటీ ద్వారా బస్టాండ్ కూడలిలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని పరిశీలిం చారు. మిషన్ అంబేద్కర్ కమిటీ సభ్యులను అభినందిం చారు. పాదయాత్రలో భాగంగా నాగులుప్పలపాడు అంబేద్కర్ నగర్ ఎలిమెంటరీ స్కూలు ఆవరణలో జరిగిన సదస్సులో మాజీ కలెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులైన ప్రతి మనిషికి కూడు, గూడు, గుడ్డ అందించాల్సిన అవసరం ఉందని, కానీ స్వాతంత్య్రం వచ్చి 76 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ అనేకమంది వీటికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందులో భాగంగానే గత రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలో భాగంగా బిసి ఎస్సి ఎస్టిలతోపాటు అనేక సామాజిక వర్గాల పేదలకు కావలసిన కనీస అవసరాలు గుర్తించడం కోసం స్వయంగా వెళ్లి వారి బాధలను, సమస్యలను పరిశీలిస్తామని తెలిపారు. దానిలో భాగంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఈ పాదయాత్ర చదలవాడ, మద్దిరాలపాడు, త్రోవగుంట గ్రామాల మీదుగా సాగింది. ఆయన వెంట ఆయన సతీమణి విజయశ్రీ, బృందం సభ్యులు ఉన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఒంగోలు బ్రాంచి : ఒంగోలు, ప్రకాశం జిల్లా.

(రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, (2002 యొక్క యాక్ట్ 54) నందలి సెక్షన్ 13(2) మరియు 13 (12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారముతో **ఋణగ్రహీత : శ్రీమతి సయ్యద్ మస్తాన్‌బీ & శ్రీ షేక్ మొహమ్మద్ ఫాజిల్** వారు చెల్లించవలసిన **బకాయి మొత్తం రూ. 11,21,185/-(అక్షరాలా పదకొండు లక్షల ఇరవై ఒక్క వేయి నూట ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** (ఇది దీ. 20-07-2023 నాటికి చెల్లించవలసిన అసలు మరియు వడ్డీ కలుపుకొని) + దీ. 20-07-2023 నుండి ఇప్పటివరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలుపుకొని నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 20-07-2023** న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు మొత్తం బకాయి సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 06-10-2023**న దిగువ పేర్కొన్న ఆస్తులను **లాంఛనప్రాయంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావా దేవీలైనా చెల్లించవలసిన **బకాయి మొత్తం రూ. 11,21,185/-(అక్షరాలా పదకొండు లక్షల ఇరవై ఒక్క వేయి నూట ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** (ఇది దీ. 20-07-2023 నాటికి చెల్లించవలసిన అసలు మరియు వడ్డీ కలుపుకొని) + దీ. 20-07-2023 నుండి ఇప్పటివరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీలకు లోబడి ఉండునని ఇందు మూలముగా ప్రత్యేకముగా ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుండురని తెలియ జేయడమైనది.

స్థిరాస్తి వివరములు

సర్వే నెం. / ఖాతా నెం. / ఇంటి నెం. : 116/1ఎ1ఎ, ప్లాట్ నెం. 54, వార్డు నెం. 1, కరుణ నగర్, **ఆస్తి విస్తీర్ణం / భూమి / బిల్డింగ్ :** 96.89 చ॥గజ॥లు లేదా 81.31 చ॥మీ॥. **సబ్ డిస్ట్రిక్ట్ ఏరియా / జిల్లా హద్దులు / గ్రామం / మున్సిపాలిటీ మొ॥ :** ఒంగోలు సబ్ డివిజన్, ఒంగోలు రూరల్, ఒంగోలు మున్సిపాలిటీ. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 54 ఎ, **దక్షిణం :** ప్లాట్ నెం. 59, **పడమర :** ప్లాట్ నెం. 53ఎ, **ఉత్తరం :** బజారు. పై షెడ్యూల్ ఆస్తి శ్రీమతి సయ్యద్ మస్తాన్‌బీ గారి పేరిట ఉన్నది.

తేది : 06/10/2023
ప్రదేశం : ఒంగోలు

సం/- అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం.693/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గిద్దలూరు మెయిన్ బ్రాంచి
రి॥బై ఇట్స్ చీఫ్ మేనేజర్, గిద్దలూరు ...వాది

వర్సెస్

చొప్పరపు రామక్రిష్ణ ...ప్రతివాది

ప్రతివాది అడ్రస్:-
చొప్పరపు రామక్రిష్ణ తండ్రి శ్రీనివాసులు
పొట్టిపల్లె గ్రామం, దద్దవాడ, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమ ఏమనగా పై దావానందు నీకు ఏమైన అక్షేపణలుయున్న యెడల తేది:16.10.2023 న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ అక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:16.10.2023
స్థలం : గిద్దలూరు — పిడతల రాజశేఖరరెడ్డి
తేది:07.10.2023 — పిటిషనర్/వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు, సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం.631/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు
కంభం బ్రాంచి రి॥బై.ఇట్స్
చీఫ్ మేనేజర్, కంభం గ్రామం, మండలం ...వాది

వర్సెస్

1.మేకల సుబ్బులక్ష్మీ
2.మేకల అంకాలయ్య ...ప్రతివాదులు

డి1& డి2 ప్రతివాది అడ్రస్:-
1.మేకల సుబ్బులక్ష్మీ భర్త అంకాలయ్య, పెద్దఓబినేనిపల్లి గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
2.మేకల అంకాలయ్య తండ్రి రంగయ్య, పెద్దఓబినేనిపల్లి గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమ ఏమనగా పై దావానందు నీకు ఏమైన అక్షేపణలుయున్న యెడల తేది:18.10.2023 న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ అక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:18.10.2023
స్థలం : గిద్దలూరు — పిడతల రాజశేఖరరెడ్డి
తేది:07.10.2023 — పిటిషనర్/వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు, సెల్ నెం.9948897433

డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, మరాటిపాలెం, కాపురస్తులు **ఎ.వి. నాగేంద్రబాబు,** తండ్రి రాఘవరావు లకు చెందిన ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడిన లింక్ డాక్యుమెంట్ **తేది : 30-09-2023**న మా ఆఫీస్ వద్ద నుండి మరాటిపాలెం లోని మా ఇంటికి తీసుకొని వెళ్ళే దారిలో నా లింక్ డాక్యుమెంట్స్ ఉన్న కవర్ పడిపోయినది. **లింక్ డాక్యుమెంట్ నెం.1158/1959, 929/1951, 1564/1958** దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని, ఫోన్ నెంబర్ గాని తెలియపరచగలరు.

ఎ.వి.నాగేంద్రబాబు, తండ్రి రాఘవరావు, మరాటిపాలెం, ఒంగోలు టౌన్, ఒంగోలు. సెల్ : 9849135749

CHANGE OF NAME

I, JC-311500W SUB MAJ **D. BHASKAR REDDY S/o D Ch Narayana Reddy** (Late), D.No.1-1, Vil:Pullareddi palle, Post: Yerramsettyvari Palle, Teh: Komarole, Dist:Prakasam, State: Andhra Pradesh, Pin 523 373. do hereby have changed my name from **D. BHASKAR REDDY** to **DUGGIREDDY BHASKAR REDDY** due to mismatch in my Service Record and my civil document vide affidavit dated 06-10-2023 before sworn Advocate & Notary.

పాస్‌పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, మంగమూరుడొంక జంపని విజయలక్ష్మి, తండ్రి సీతా రామయ్య, సంబంధించిన పాస్‌పోర్ట్ నెం. H5155983, D.O.I. 28/08/2009 న నేను మంగమూరుడొంక నుండి డిపోకు పోవు మార్గమధ్యంలో నా యొక్క పాస్ పోర్టు పోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

జంపని విజయలక్ష్మి
తండ్రి సీతా రామయ్య, మంగమూరుడొంక, ఒంగోలు టౌన్, ఒంగోలు. సెల్ 8897845647

వేలం ప్రకటన
మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : చీరాల

EP NO: 90/2017 OS NO: 436/2007

Between:-
బత్తుల కొండలరావు ...D.H.R
మరియు
తుమ్మా ఆదిలక్ష్మి వగైరా ...J.D.R's

పై నెంబరు EP షెడ్యులు దాఖలా ఈ దిగువ స్థిరాస్తి JDR's నుండి DHRకి రావలసిన రిజిష్టర్ తాకట్టు బాకీని రాబట్టు నిమిత్తం పై కోర్టువారు ది: 07-11-2023న పై కోర్టులో వేలం వేయుటకు కోర్టువారు ఆదేశాలు జారి చేసి యున్నారు. కావున పాట దారులు ఎవరైనను వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టువారి షరతులకి లోబడి వేలంపాట నిర్వహించ బడును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, చీరాల స.డి పేరాల గ్రామం చీరాల పాత మున్సిపల్ 1 వ వార్డు, యిప్పటి 3వ వార్డు పేరాల గ్రామ సర్వేనెం 9/2లోని 141 రు గల జవహర్ నగర్ లోని 0.02 సెంట్లు లేక 97 చ.గ సరియగు 77.6 చ.మీ స్థలం మరియు ఈ స్థలంలో గల రాతి గోడల పెంకు ఇల్లుకు హద్దులు
తూర్పు :- పిచ్చుక సూర్య నారాయణ గారి ఇల్లు స్థలం హద్దు.
దక్షిణం :- శ్రీ రామ మందిరం, వగైరాల స్థలం హద్దు
పడమర :- తుమ్మా వీరేశలింగం గారి స్థలం హద్దు
ఉత్తరం :- మునిసిపల్ బజారు హద్దు
వేలంతేది:-07-11-2023
ఫర్దర్ హియరింగ్:-14-11-2023
D.H.R విలువ 1,00,000=00
అమీనా విలువ:- 1,60,000=00

ప్రకటన జారీ చేయువారు
బందారుపల్లి హేమంతకుమార్ బి.కాం.,బి.ఎల్.
అడ్వకేట్ & నోటరీ (కేంద్ర ప్రభుత్వం)
చర్చ్ కాంపౌండ్, పేరాల, చీరాల - 523157

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయటం ఏమనగా నా క్లయింటు బాపట్ల జిల్లా, పేరలి నివాసం దబ్బకూటి దేవదాసు గారి భార్య దబ్బకూటి విజయకుమారి మరియు ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, 2వ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర ఆనందరావు రోడ్డు దోరునెం. 53-1-8 లో నివాసం చిరుమామిళ్ల రజని భర్త అంబటి వెహేమ్మా అను వారిపురు కలిసి నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియపరచుట ఏమనగా నా క్లయింటు తేది 26-09-2023 న ప్రకాశంజిల్లా, ఒంగోలు టౌన్, పోతురాజుపాలెం, బాలాజీనగర్, అగ్రహారం లో నివాసం అత్తులూరి వీరాస్వామి గారి కుమారుడు సత్యనారాయణ అను వారి వద్ద నుండి నివేశన స్థలమును విక్రయ ఖరార్ అగ్రిమెంటు ద్వారా ఈ దిగువ షెడ్యూలు లోని 3750 చ.అ.లు లేక 52 గదులు 6 చ.అ.లు నివేశన స్థలమును కొనుగోలు చేసి ప్రస్తుతము నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిష్టర్ చేయించుకొనుటకు సిద్దపడి ఉండియున్నారు . ఈ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవరికైనను ఎటువంటి అక్షేపణలు, అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలవడిన వారం రోజులలోపు నా క్లయింటుకు గానీ, ఈ దిగువ ఉదహరించిన సెల్ ఫోన్ నెంబరుకు గానీ తెలియపరచగలరు.

షెడ్యూలు:

ప్రకాశంజిల్లా, ఒంగోలు స.రి. యిలాకా ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్‌లో చేరిన మున్సిపల్ 6వ వార్డు, 6వ బ్లాకు, అన్నవరప్పాడు గ్రామ సర్వేనెం. 106/1 రులో య. 3-78 సెంట్లు, సర్వేనెం. 106/2 రులో య. 0-87 సెంట్లు వెరశి య. 4-65 సెంట్లులో ప్లాను దాఖలా ప్లాటు నెం. 76 రులో గల 52 గదులు 6 చ.అ.లు ఖాళీ స్థలమునకు హద్దులు:
తూర్పు : 30 అ॥లు వెడల్పు గల రోడ్డు – యా దిశ 50 అ॥లు
దక్షిణం : ప్లాటు నెం. 75 రు స్థలం – యా దిశ 75 అ॥లు
పడమర : ప్లాటు నెం. 74 రు స్థలం – యా దిశ 50 అ॥లు:
ఉత్తరం: ప్లాటు నెం. 178 రు స్థలం – యా దిశ 75 అ॥లు.

ఇట్లు,
కె. నాగేశ్వరరావు
అడ్వకేట్, ఒంగోలు,
సెల్ : **9703102929**
అంబటి. వెహేమ్మా
సెల్ : **9441466490**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం.234/2021

సిండికేట్ బ్యాంక్, గిద్దలూరు బ్రాంచి
ప్రస్తుతం కెనరా బ్యాంక్, గిద్దలూరు బ్రాంచి
రి॥బై.ఇట్స్ బ్రాంచి మేనేజర్, గిద్దలూరు ...వాది

వర్సెస్

పార్శ్య రంగనాయకులు మరియు ఒకరు ...ప్రతివాదులు

ప్రతివాది అడ్రస్:-
యిప్పల రమణయ్య తండ్రి వెంకటయ్య, ఎంప్లాయి, చట్టిరెడ్డిపల్లె గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమ ఏమనగా పై దావానందు నీకు ఏమైన అక్షేపణలుయున్న యెడల తేది:10.10.2023 న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ అక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:10.10.2023
స్థలం : గిద్దలూరు — పిడతల రాజశేఖరరెడ్డి
తేది:07.10.2023 — పిటిషనర్/వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు, సెల్ నెం.9948897433

బహిరంగ ప్రకటన
ప్రకాశం జిల్లా వినియోగదారుల కమిషన్ ఒంగోలు
CC: 66/2022

ఆముదం వెంకట నాగిరెడ్డి ...కంప్లైనెంట్

వర్సెస్

ది బ్రాంచ్ మేనేజర్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ మార్కాపురం ప్రకాశం జిల్లా ...వగైరాలు

నోటీసు టూ OP3
కొప్పరపు సుబ్రహ్మణ్యం, ఎల్ఐసి ఏజెంట్ కోడ్ నెంబర్ 0211465.A లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మార్కాపురం ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కంప్లైంట్ లో నీవు మూడవ ఆపోజిట్ పార్టీగా ఉన్నావు నీవు పై తెలిపిన కోర్టుకు స్వయంగా హాజరై మీ అక్షేపణలు ఏమైనా ఉన్నను తెలుపుకొనుటకు నీవు తేదీ 16.10.2023న ఈ కేసులో హాజరు అగుటకు వాయిదా వేసినారు ఆరోజు ఉదయం గం: 10:30 ని॥లకు పై కోర్టులో హాజరు కావలయును అటుల హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించెదరని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది 07.10.2023

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
కంప్లైనెంట్ తరుపు న్యాయవాది
ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం.315/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు
క్రిష్ణంశెట్టిపల్లె బ్రాంచి రి॥బై.ఇట్స్
బ్రాంచి మేనేజర్, క్రిష్ణంశెట్టిపల్లె గ్రామం ...వాది

వర్సెస్

సూరా రవీంద్రనాధ్‌రెడ్డి మరియు ఒకరు ...ప్రతివాదులు

1వ ప్రతివాది అడ్రస్:-
సూరా రవీంద్రనాధరెడ్డి తండ్రి బాలిరెడ్డి, ఎల్ఐసి ఏజెంట్, టీచర్స్ కాలనీ, రాచర్ల రోడ్డు, గిద్దలూరు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమ ఏమనగా పై దావానందు నీకు ఏమైన అక్షేపణలుయున్న యెడల తేది:09.10.2023 న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ అక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:09.10.2023
స్థలం : గిద్దలూరు — పిడతల రాజశేఖరరెడ్డి
తేది:07.10.2023 — పిటిషనర్/వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు, సెల్ నెం.9948897433

Dr. Samuel George Institute of Engineering & Technology
Approved By AICTE, new Delhi & Affiliated to JNTUK, Kakinada
An ISO 9000 : 2001 Certified Institution
Mobile : 9618257287, 9849332122 Website : www.drsgiet.ac.in,
e-mail : sgit.principal@gmail.com, drsgit_35@yahoo.co.in, College Code : 35

SPOT ADMISSIONS NOTIFICATION FOR APECET - 2023, LE

APECET-2023 qualified and possessing 45% and above for OC and 40% and above for BC/SC/ST of who have passed - Diploma/B.SC Examination with 45% and above for OC, 40% and above for BC/SC/ST and who have not taken admission in any college so far may attend for spot admissions in this college along with all oifginal certificates on 09/10/2023.

Contact: 9440242501

SD//- PRINCIPAL
DR. SAMUEL GEORGE INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY,
MARKAPUR 523 316, PRAKASAM DIST

కలుషిత నీరు తాగి 25 మూగజీవాలు మృతి

- నీటిలో విషం కల్పిన వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎపి గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు

పశువైద్యాధికారులతో, బాధితులతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

విషపు నీటిని తాగి శుక్రవారం సాయంత్రం 25 జీవాలు మరణించిన ఘటన మార్కాపురం మండల పరిధిలోని పెద్దయాచవరం గ్రామ పొలాల్లో శుక్రవారం సాయంత్రం దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. ఘటన గురించి సమాచారం అందుకున్న ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ కార్యదర్శి తోట తిరుపతిరావు గొర్రెలు చనిపోయి నష్టపోయిన పశుపోషకులు మేడబోయిన కాశయ్యను శనివారం పరామర్శించి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజులాగానే శుక్రవారం ఉదయం మూగజీవాలు పెద్దయాచవరం గ్రామం నుంచి కాపాలదారుడు పొలాల్లో మేతకు తోలుకొని వెళ్ళాడు. ఈ క్రమంలో తర్లపాడు మండలం పోతలపాడు గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలానికి నీరు అవసరం కావడంతో అడవిలో బోరు వేసి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేసుకుంటున్నాడు. పెద్దయాచవరం-పోతవరం మార్గమధ్యలో పైపులు పగిలి లీకేజీ అయిన నీరు గుంతల్లోకి పెద్ద ఎత్తున చేరింది. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో ఉండే జీవాలు వాటి దాహార్తి తీర్చుకునేందుకు రోజు ఆ నీటిని తాగిస్తుంటారు శుక్రవారం మాత్రం ఆ గుంతల్లో చేరిన నీళ్ల తాగిన జీవాలు కింద పడిపోయి అక్కడిక్కడే 25 జీవాలు మృతువ్యాతపడ్డాయి. మరికొన్ని జీవాలు తిక్క తీసుకొని అడవిలో వెళ్ళిపోయి చెట్టుకి ఒకటి పుట్టుకొకటిగా కనబడకుండా పోయాయి. జరిగిన నష్టం గ్రహించిన పశుపోషకులు జీవాలు తాగే నీటిలో ఎవరో విషం కలపడంతో ఈ దారుణం చోటు చేసుకున్నదనీ లబోదిబోమంటూ పశువైద్యులకు సమాచారం ఇచ్చారు. మృతిచెందిన జీవాలు విలువ రూ.3 లక్షల వరకు ఉంటుందన్నారు. ఇంతటి ఘాతకానికి ఒడిగట్టిన వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చనిపోయిన జీవాలకు పోస్టుమార్టం నిర్వహించి కుంటలో తాగిన నీటిని, మట్టిని, శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపించి చనిపోయిన ఒక్కొక్క జీవానికి రూ.10వేలు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండలం సంఘం కార్యదర్శి నక్క గంగరాజు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు ఎప్పుడిస్తారో చెప్పాలి.?

(మొదటిపజీ తరువాయి)

మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌కు, మహిళలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సోమవారం నుంచి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, అవసరం ఉన్న చోట డీప్ బోర్లు ఏర్పాటు చేస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఎస్‌కే బషీరా, శాంతకుమారి, రత్తమ్మ, మై మూన్, ఏడుకొండలు, నరేంద్ర, ముంతాజ్, బుజ్జి, ధనలక్ష్మి, కాశయ్య పాల్గొన్నారు.

– కనిగిరి ఏపీ మోడల్ స్కూల్‌లో 700 మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, గత నాలుగు రోజుల నుంచి తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని, టాయిలెట్లకు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ దష్టికి ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాలచెన్నారావు సమస్యను తీసుకెళ్లి.. వినతిపత్రం అందజేశారు.

ఆ ఓట్లు తొలగిస్తారా? ఉంచుతారా?

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ సభ్యులుగా ఉన్నారు. విచారణలో భాగంగా చనిపోయినట్లుగా ఫారం-7 దరఖాస్తు వచ్చిన నివాసాలకు వెళ్లి.. మరణ ధృవీకరణ పత్రం కోసం వారి కుటుంబసభ్యులను అడుగుతున్న సమయంలో తాము బతికే ఉన్నామంటూ వారు చెప్పుకోవలసి వస్తోంది. తమ ఓటు ఎక్కడ ఉంచుకోవాలి అనేది ఓటరు ఇష్టం కనుక వారి అభీష్టం మేరకు ఓటు హక్కును కల్పించాలి. ఓటుతో ఆధార్ అనుసంధానం దాదాపు 90 శాతం పూర్తి అయినందున రెండు చోట్ల ఓటు అనేది ఇప్పుడు కుదిరే పనికాదు. అలా ఎవరైనా రెండు చోట్ల ఓటు కలిగి ఉంటే వారు తమ ఇష్ట ప్రకారం ఒక చోట ఓటును ఉంచుకునే హక్కు ఉంది. ఈ అంశాల ప్రకారం త్రిసభ్య కమిటీ సభ్యులు విచారణ పూర్తి చేయాల్సి ఉంది. ఫారం-7 దరఖాస్తులపై వారు ఇచ్చిన నివేదికల అనంతరం చర్యలు ఉంటాయని భావిస్తున్నారు. అధికారులపై అధికార పార్టీ నేతల ఒత్తిడి ఉన్న క్రమంలో టిడిపి పర్చూరు నియోజకవర్గ సానుభూతి పరుల ఓట్లు ఎన్ని ఉంటాయో.. ఎన్ని పోతాయో వేచిచూడాల్సి ఉంది.

బత్తాయి మొక్కలను నరికి వేశారని ఫిర్యాదు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

తన పొలంలో సాగు చేసుకున్న బత్తాయి మొక్కలను అదే గ్రామానికి చెందిన ధర్మరాజుల గురవయ్య అక్రమంగా నరికేశారని రైతు యక్కంటి తిరుపతిరెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి.బ్రహ్మానాయుడు ఆ పొలాన్ని శనివారం పరిశీలించారు. రైతు తిరుపతిరెడ్డిని వివరణ కోరగా సర్వేనెంబర్ 197లో తనకు 6 ఎకరాల పొలం ఉందని, అందులో బొప్పాయి, బత్తాయి, మిరప పంటలను సాగు చేసుకుని జోనోపాధి చేసుకుంటున్నానని తెలిపారు.. మొక్కలను పరిశీలించిన ఎస్ఐ బ్రహ్మానాయుడు మాట్లాడుతూ నీకు గురవయ్యకు వివాదం ఏంటని ప్రశ్నించగా తిరుపతిరెడ్డి తన పొలంలో అతనికి సంబంధించి సర్వే నెంబర్ 197లో 50సెంట్లు ఉందని, అది 20 సెంట్లు ఒక చోట, 30 సెంటు మరొకచోట విడివిడిగా ఉన్నదని తెలిపారు. అయితే అతను పొలం సర్వే

నరికి వేసిన మొక్కలను పరిశీలిస్తున్న ఎస్సై బ్రహ్మానాయుడు

చేయించుకోకుండా తన భూమిలో నాటుకున్న పండ్ల మొక్కలను నరికి వేశాడని వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.బ్రహ్మానాయుడు మాట్లాడుతూ ఆ భూమికి సంబంధించిన పత్రాలను, సర్వే రిపోర్టుల ప్రకారం గురవయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మూడేళ్లుగా ముందుకు కదలక..

(మొదటిపేజీ తరువాయి)

మంజూరు చేశారు గానీ అంతర్గత రహదారుల నిర్మాణం జరగలేదు. విద్యుత్, గృహాల కట్టుబడి కోసం నీటి వసతి సకాలంలో సమకూరలేదు. లబ్ధిదారులు ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతాలకు దూరంగా స్థలాలు కేటాయించారు. దీంతో గృహనిర్మాణాలకు కావలసిన మెటీరియల్‌ను అక్కడికి తీసుకెళ్లడం ఖర్చుతో కూడిన పనైంది. స్థలం లోతట్టు ప్రదేశంలో ఉన్నందున పునాదుల ఖర్చు పెరిగింది. గడిచిన రెండేళ్లుగా సిమెంట్, ఇటుకలు, నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిపోయాయి. సెంట్రింగ్ సామగ్రి అద్దెలు పెరిగాయి. పెరిగిన ధరలరీత్యా గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ఇస్తున్న మొత్తాన్ని పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అన్ని సౌకర్యాలూ సమకూరుస్తున్నాం.. హౌసింగ్ పీడీ ప్రసాద్

జిల్లాలో జగనన్న కాలనీలలో పక్కాగహాలకు రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని, పక్కాగహాలను నిర్మించుకోలేక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు కావలసిన చేయూతనిస్తున్నామని జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే లబ్ధిదారులకు అవసరమైన ఇటుకలు తక్కువ ధరకు లభించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గహనిర్మాణాలకు సెంట్రింగ్ కొరత ఉన్నందున కొత్తగా సెంట్రింగ్ యూనిట్లను మంజూరు చేస్తామన్నారు. ఇంటి నిర్మాణం కోసం ఇసుక, సిమెంట్, స్టీల్ దశలవారీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. రెడీమేడ్‌గా తయారుచేసిన దర్వాజాలు, కిటికీలు ఇస్తున్నామని పీడీ తెలిపారు. ఇలా మొత్తంగా రూ.1.80 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళా గృహ లబ్ధిదారులకు అదనంగా రూ.35 వేలు రుణంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పనిదినాలు కల్పిస్తున్నామన్నారు. వీటితో పాటు ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తూ లబ్ధిదారుల శాశ్వత స్థిర నివాసం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు చెప్పారు. త్వరితంగా లబ్ధిదారులు తమ గృహాలు నిర్మించుకోవాలని పీడీ ప్రసాద్ కోరారు.

ఒక మంచి వ్యక్తిని కోల్పోయాం..

కొండపి ఎమ్మెల్యే స్వామి

పజాశక్తి-టంగుటూరు

మండల తెలుగుదేశం పార్టీలో ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో మండల టిడిపి నాయకులు తిప్పగుడిసె రమేష్ తండ్రి కోటయ్య సంస్మరణ సభకు ఎమ్మెల్యే స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే స్వామి నివాళులర్పించి, రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్

కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్ర కార్యదర్శి ధర్నాసి బ్రహ్మానందం, టిడిపి నాయకులు మక్కెన వెంకట్రావు, ఆరెతోటి బాబురావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టివి మెకానిక్ మృతి

ప్రజాశక్తి-ఒంగోలు



రోడ్డు ప్రమాదంలో టివి మెకానిక్ మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలోని త్రోవగుంటలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన పఠాన్ మహ్మద్ ఖాన్ (45) తను ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒంగోలు తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మహ్మద్‌ఖాన్ అన్న రహంతుల్లా ప్రజాశక్తి కురిచేడు మండల విలేకరిగా పని చేస్తున్నాడు.

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

లారీ బోల్తా.. క్లీనర్ మృతి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

సిమెంటు దిమ్మెలతో వెళుతున్న ర్యాలీ అదుపుతప్పి బోల్తా పడటంతో క్లీనర్ మృతిచెందిన ఘటన శనివారం రాత్రి జరిగింది. మండలంలోని వేములపాడు ఘాట్ రోడ్డు వద్ద రైల్వే ట్రాక్ సిమెంట్ దిమ్మెలతో గిద్దలూరు నుంచి ఒంగోలు వైపు సిమెంటు దిమ్మెల లారీ వెళుతోంది. ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తా కొట్టింది. ప్రమాదంలో లారీలోని క్లీనర్ కాళ్ల సుబ్బారావు(30) అక్కడికక్కడే మతిచెందాడు. డ్రైవర్ గాయాలయ్యాయి. ఈయనను పొదిలి వైద్యశాలకు తరలించినట్లు హనుమంతునిపాడు ఎస్సై తెలియజేశారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ, ఎస్ఐ

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడే రెండు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి.శ్రీరామ్ తెలిపారు. బెట్టింగ్ ముఠా సభ్యులు శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామానికి చెందిన నరాల ప్రసాద్, ఎం . శ్రీనివాసులనూ అను వారు ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో క్రికెట్ బెట్టింగ్ ఆన్లైన్‌లో చేస్తుండగా శింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్ ఎస్సై.టీ.శ్రీరామ్ సిబ్బందితో కలసి ముద్దాయిలను పట్టుకొని వారిద్దరి వద్ద నుంచి రూ.99వేలు నగదు సీజ్ చేశారు. వారిని విచారించి, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టుకు హాజరు పరుస్తామని వివరించారు.

'సురక్షకు' విశేష స్పందన

ప్రజాశక్తి-అర్ధవీడు

ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం బొల్లుపల్లి సచివాలయ ఆవరణలో శనివారం జగనన్న సురక్ష పేరుతో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ జగదీశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ శిబిరంలో 300మందికి వందలకు పైగా వైద్య శేవలు పొందారు. శిబిరం సమయానికి ముందుగా సుమారు 150మంది అక్కడికి చేరుకున్నారు.

మార్క్ లిస్ట్ ఇవ్వాలంటే పైసలు ఇవ్వాల్సిందేనా?

◆ మార్కుల జాబితా పేరుతో ప్రైవేటు పాఠశాలల దోపిడీ ◆ అవకాశం వచ్చినప్పుడల్లా వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలు ◆ వసూలు చేసిన డబ్బు తిరిగి ఇప్పించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మార్కు లిస్టులు ఇవ్వాలంటే రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు వసూళ్లు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య అన్నారు. డబ్బు వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఇఒ రామారావుకు వినతి పత్రం శనివారం అందజేశారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎస్ఎస్సి బోర్డు ఒరిజినల్ మార్క్ లిస్టులను అన్ని పాఠశాలలకు విద్యాశాఖ పంపిణీ చేసిందని తెలిపారు. వాటిని విద్యార్థులకు ఇచ్చేందుకు అదనంగా వసూళ్లు చేస్తున్నట్లు విద్యార్థులు ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకు వచ్చారని డిఇఒకు వివరించారు.

డిఇఒకు ఫిర్యాదు చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య

విద్యార్థులు 10సంవత్సరాల పాటు కష్టపడి చదువుకుని సంపాదించుకున్న మార్కుల జాబితా కోసం లంచం అడగడం అంటే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఏమి నేర్పిస్తున్నాయని ప్రశ్నించారు. పాఠశాలల్లో చేరినప్పటి నుండి పుస్తకాలు, యూనిఫాం, పరీక్షల ఫీజుల పేరుతో విచ్చలవిడిగా దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇవి సరిపోవు అన్నట్టు దొరికిందే సందుగా మార్క్ లిస్ట్ కోసం డబ్బులు వసూలు చేయడం సరైనది కాదని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఈ పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. వెంటనే విద్యా శాఖ అధికారులు స్పందించాలని, సర్టిఫికెట్ కోసం డబ్బులు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల వద్ద తీసుకున్న సొమ్ము తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్టిఫికెట్ కోసం ఎవ్వరికీ డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు

గ్రేస్ ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పల్లెకోన గ్రామానికి చెందిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెం రాజ్ మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. అమర్తులూరు మండలం బోడపాడు పంచాయతీలోని కెజీపాలెంకు చెందిన కొత్తపల్లి మాణిక్యరావు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధి గురై అనారోగ్యంతో గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందు తుండగా వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మూల్పూరుకు చెందిన గాదిపోగు క్రీస్తుదాసు అనారోగ్యంతో మృతిచెందిగా గ్రామస్తులు ద్వారా తెలుసుకుని మట్టి ఖర్చులు నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కొత్తపల్లి సురేష్, రవి, సీతయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న ఆశ కార్యకర్తలు

రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - చీరాల

గుంటూరు జిల్లా తాడేపల్లి పీహెచ్సీలో ఆశా వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న కృపమ్మ జగనన్న సురక్ష పని ఒత్తిడి వల్ల గుండెపోటుతో చనిపోయిందని, ఆ కుటుంబానికి రూ.50లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ డిమాండ్ చేశారు. మండలంలోని ఈపురిపాలెం పిహెచ్సి వద్ద బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి ఎం వసంత రావు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారంపరంతంగా పెరిగిందని అన్నారు. అధికారుల వేధింపులు పెరిగాయన్నారు. ఆశా వర్కర్లకు పండుగ సెలవు లేదని చెప్పారు. కృపమ్మ కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం పిహెచ్సి డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

కొండ్రు బాబ్జి, వెంకటేష్‌కు గజమాలతో ఘన సన్మానం

బాబ్జీకి ఘన సన్మానం

ప్రజాశక్తి - చీరాల

పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలను అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందని వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. పట్టణంలోని కారంచేడు గేటు సెంటర్‌లో వైసిపీ పట్టణ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కొండ్రు బాబ్జిని శనివారం ఘనంగా సన్మానించారు. బాణా సంచాలతో వెంకటేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అధ్యక్షులు కొండ్రు బాబ్జి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వెంకటేష్ బాబును గెలిపించుకోవటమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. తొలుత అంబేద్కర్, పూలే, బుద్ధుడు, వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసిమళ్ల సల్మాన్ అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, గుంటూరు ప్రభాకరరావు, బాలకృష్ణ, మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, తలకాయల సుధీర్, యాతం మేరిబాబు, శిఖా సురేష్ పాల్గొన్నారు.

భూమి పంపిణీ చేయాలని వినతి

ఎంఎల్ఎ బలరాంను కలిసిన విజయనగరకాలనీ వాసులు

ప్రజాశక్తి - చీరాల

విజయనగకాలనీ ఉమ్మడి భూమిగా ఉన్న 62ఎకరాలను కాలనీలో మిగిలిపోయిన లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఎంఎల్ఎ కరణం బలరామ కృష్ణమూర్తిని శనివారం ఆయన నివాసంలో విజయనగర కాలనీవాసులు కలిసి వినతి పత్రం అందజేశారు. కారంచేడు ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఎంఎల్ఎ దృష్టికి తెచ్చారు. తమ భూములకు రక్షణ కల్పించాలని కోరారు. ఆ భూమిని బాధిత కుటుంబాలకు పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. కారంచేడు ఘటనలో అప్పటి ప్రభుత్వం బాధితులకు ఉద్యోగం, ఇంటి నిర్మాణాలతో పాటు ఉమ్మడి భూమిని రామాపురం వద్ద సుమారు 62ఎకరాలు అందజేసింది అన్నారు. అయితే తమ భూములలో ఇసుక అక్రమ త్రవ్వ కాలకు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి కాలనీలో కొందరి సహకారిస్తున్నట్లు తెలిపారు. భూ సర్వేలు జరుగుతున్నాయని, కొందరు స్థలాలను ఆక్రమించుకుంటున్నట్లు కాలనీలో ప్రచారం జరుగుతోందని తెలిపారు. కావున తమ భూములను అసలైన బాధితులకు పంపిణీ చేయాలని కోరారు.

ఎంఎల్యే బలరాంకు వినతి పత్రం ఇస్తున్న కాలనీ వాసులు

10న జాబ్ మేళా

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 10న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బి శ్రీనివాసరావు తెలిపారు. ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, సి డాప్, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలో ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్, హ్యుందాయ్, సిఈటిసి సోలార్ తదితర కంపెనీలు ఉద్యోగ కల్పన చేస్తాయని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు 9346280289, 9988853335 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - చిన్నగంజాం

ప్రకృతి వ్యవసాయంపై సిబ్బందికి వ్యవసాయాధికారి భాస్కరరావు శనివారం శిక్షణ నిర్వహించారు. ఆర్‌బికెలకు మ్యాపింగ్ క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ఆర్గానిక్ ఫాంలో ఈ క్రోకింగ్ ఫాంలో ఈ క్రాప్ బుకింగ్ చేయడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ వరదానం, ఎంఎఫ్‌టి భారతి, యూనిట్ ఇన్‌ఛార్జిలు జయమ్మ, గీత, విజయానంద్ పాల్గొన్నారు.

ఆ రోడ్డులో ప్రయాణమంటే నరకమే

ప్రజాశక్తి - పంగులూరు

ఆ రోడ్డులో ప్రయాణిస్తే వాహనాలకు ఏదో ఒక పరికరం దెబ్బతినిపోతుంది. లేదా మనిషికి ఎక్కడో ఒకచోట నొప్పి వస్తుంది. ఆ రోడ్డులో ప్రయాణించాలంటే వెనక, ముందు చూసుకొని జాగ్రత్తగా ప్రయాణించాలి. ఆ రోడ్డులో వాహనాల మీద ప్రయాణించే కన్నా కాలినడకననే ముందుగా గమ్యం చేరుకుంటారు. అందుకే ఆ రోడ్లో ప్రయాణం అంటే నరకమే అంటారు. అదే జనకవరం – కొండమంజులూరు రోడ్డు. అధికారులు, ఉద్యోగులు ఆ రోడ్డుపై నిరంతరం ప్రయాణిస్తుంటారు. కానీ దీన్ని పట్టించుకున్న నాధుడే లేడు. సుమారు 6 కిలోమీటర్ల దూరం ఉన్న ఆ రోడ్డును నాయకులు గతంలో ప్రతి మూడు, నాలుగు సంవత్సరాలకు మరమ్మతులు చేసేవాళ్లు. తారు రోడ్డు వేయటం చేస్తూ ఉండేవాళ్లు. అయితే గత ఐదు సంవత్సరాలుగా ఈ రోడ్డులో ఎలాంటి పనులు చేయలేదు. దీంతో రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది. మార్జనులలో కూడా తారు లేచిపోయింది. గుంటలు పడింది. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్లలన్నా ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డుపై కొండమంజూరు నుండి కోటపాడు మీదుగా జనకవరం స్టేజి వరకు వచ్చి మండల కేంద్రమైన పంగులూరు వెళుతుంటారు. మండల కేంద్రానికి వివిధ పనులపై ప్రజలు మీద ఆటోలు, ద్విచక్ర వాహనంపై వస్తూ ఉంటారు. అంతేకాకుండా వ్యవసాయ పనుల కోసం కోటపాడు, కొండమంజులూరు గ్రామాలకు నిరంతరం కూలీలు వెళ్లి వస్తుంటారు. ఎప్పుడు వాహనాలు తిరుగుతూ ఉంటాయి. సుబాబులు లోడులతో లారీలు కూడా తిరుగుతుంటాయి. రోడ్డు మొత్తం గుంతల మయంగా మారడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వాహన చోదకులు చెబుతున్నారు. పాలకులు గానీ, అధికారులు గానీ ఈ రోడ్డును గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని అంటున్నారు. ఇప్పటికైనా రోడ్డును తారు రోడ్డుగా పునర్నిర్మించాలని, ప్రజలు ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

లేచిపోయిన తారురోడ్డు

పరిహారం కోసం ఎదురు చూపులు

- దఫ్తాలన్నీ పూర్తైనా ఆర్థిక శాఖ కొర్రీలు
- కారంచేడు, ఇంకొల్లు మండలాల రైతుల ఎదురు చూపులు
- అలేరు వాగు భూ పరిహారం కోసం రైతుల ఆవేదన
- జగనన్న భూహక్కులో విస్తీర్ణం తొలగింపుపై రైతుల ఆందోళన

ప్రజాశక్తి - ఇంకొల్లు

పదేళ్లుగా కారంచేడు, ఇంకొల్లు మండలాల పరిధిలోని సుమారు ఐదు వందల మంది రైతులు ఎదురు చూస్తున్నారు. క్రిష్ణ డెల్టా, మురుగు కాలువల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2012–13లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చీరాల నీటిపారుదల శాఖ పరిధిలోని క్రిష్ణడెల్టా ఎడమకాలువ క్రింద వేటపాలెం స్ట్రెయిట్‌కట్ రొంపేరు వాగు, అలేరు వాగు ఆధునీకరణ పనులు చేపట్టింది. నీటి పారుదల శాఖ జిఒ నెంబర్ 69/2007 చట్టప్రకారం అలేరు వాగు అభివృద్ధికి రైతుల భూమి సేకరించారు. భూమి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామన్నారు. అప్పట్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్‌డిఒ సంబంధిత అధికారులు భూసేకరణ చేశారు. కాని ఇప్పటి వరకు రైతులకు ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. పరిహారంకు సంభందించి అన్నిరకాల అనుమతులుతో దస్త్రాలు పూర్తిచేశారు. ఆర్థిక శాఖకు దస్త్రం పంపారు. అయిన ప్రభుత్వం చెల్లింపులు చేయకుండా కొర్రీలు వేస్తు ఫైలును తిప్పి పంపిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. అన్ని సక్రమంగా ఉన్నా ఒకటికి రెండు మూడు సార్లు ఫైలు తిప్పి పంపించడమైన రైతులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. బాధిత రైతుల కథనం ప్రకారం పర్చూరు నియోజకవర్గంలోని కారంచేడు, ఇంకొల్లు రెండు మండలాల పరిధిలోని పావులూరు, ఇంకొల్లు, దగ్గుపాడు, ఇడుపులపాడు, కొడవలవారిపాలెం రెవిన్యూ పరిధిలోని 11గ్రామాలకు సంభందించి వివిధ సర్వే నెంబర్లలో 117ఎకరాలు సేకరించారు. ఎకరాకు రూ.14.20లక్షల చొప్పున రూ.17కోట్లు పరిహారం 500 కుటుంబాలకు చెల్లించవలసి ఉంది. గత ఎన్నికల సమయంలో భూపరిహారాలు చెలిస్తామన్న నేటి ప్రభుత్వం కూడ తాత్సర్యం చేస్తుందని బాధిత రైతులు వాపోతున్నారు.

రైతుల భూమి సేకరించి అభివృద్ధి చేసిన అలేరు వాగు

మానం శ్రీనివాసరావు, రైతు, నాయుడివారిపాలెం.

రైతు శ్రీనివాసరావు

తన భూమి ఆలేరు వాగు అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంది. తనకు ఒక్క రూపాయ కూడ పరిహారం చెల్లించలేదు. కానీ ఇప్పుడు భూమి ప్రభుత్వానిదని అంటున్నారు. మా గ్రామంలో జగన్నన్న భూహక్కు క్రింద భూసర్వే చేశారు. అందుకు సంభందించిన హక్కుపత్రాలు ఇస్తున్నారు. అందులో మా పట్టాభూమి వాగు క్రింద పోయినట్లు తన భూమి విస్తీర్ణం తొలగించి ఇస్తున్నారు. భూసేకరణ చట్టప్రకారం ప్రభుత్వం తీసుకుంది కాబట్టి భూమిపై మీకు హక్కు ఉండదని అధికారులు అంటున్నారు. సర్వేయర్లు, సంభంధిత అదికారులు నాకు 40సెంట్ల విస్తీర్ణంకు పరిహారం ఇవ్వాల్సి ఉంది.

మానం శివపార్వతి, బాధిత రైతు,

మా ఊరికి సంభందించి దగ్గుపాడు రెవిన్యూ పరిధిలో 49ఎకరాలకు పరిహారం రావలసి ఉన్నది. అన్ని కాగితాలు పూర్తి చేశారు. ఆర్థిక శాక స్పందించటం లేదు. పరిహారం ఇవ్వడానికి ఆటంకం చేస్తుంది. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి 11గ్రామాలకు చెందిన 500మంది బాధితులకు పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

గ్రానైట్ ఎగుమతులను పెంచాలి

- వైజాగ్ సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాస్

- గ్రోత్ సెంటర్లోని గ్రానైట్ పరిశ్రమల సందర్శన

ప్రజాశక్తి-మద్దిపాడు

గ్రానైట్ ఎగుమతులను పెంచాలని వైజాగ్ సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాస్ సూచించారు. సాధారణ తనిఖీలలో భాగంగా శనివారం గుండ్లపల్లి గ్రోత్‌సెంటర్ సెజ్ పరిధిలోని క్వార్జ్, క్రాఫ్ట్, జ్యోతి గ్రానైట్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి గ్రానైట్ ప్రతినిధి పవన్‌కుమార్ వైజాగ్ సెజ్ కమిషనర్ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి.. స్వాగతం పలికారు. అనంతరం వైజాగ్ సెజ్ కమిషనర్ జ్యోతి గ్రానైట్ పరిశ్రమలోని పలు విభాగాలు పరిశీలించి.. వివరాలు తెలుసుకున్నారు. జ్యోతి గ్రానైట్ పరిశ్రమలోని మిషనరీ నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, కార్మికుల పనితీరు, గ్రానైట్ ప్రాసెసింగ్, కటింగ్, పాలిషింగ్ యూనిట్స్ క్షుణ్ణంగా పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జ్యోతి గ్రానైట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, చత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో 30 శాతం ఎగుమతులలో పెరుగుదల ఉందని, ప్రకాశం జిల్లాలోని గ్రోత్ సెంటర్ సెజ్ కూడా అదేవిధంగా పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జ్యోతి గ్రానైట్స్ ఫ్యాక్టరీ నిర్వహణ, పనితీరు, ఎగుమతుల విధానం సంతృప్తికరంగా ఉందని తెలిపారు.

గ్రోత్‌సెంటర్‌లో పరిశీలిస్తున్న ముప్పాల శ్రీనివాస్

అనంతరం వైజాగ్ సెజ్ కమిషనర్ శ్రీనివాస్‌కు జ్యోతి గ్రానైట్ ప్రతినిధి పవన్‌కుమార్ శాలువాతో సత్కరించి మెమోంటో బహుకరించారు.

ఫ్యాక్టరీ యజమానులతో ముఖాముఖి

పలు ఫ్యాక్టరీల సందర్శన అనంతరం ఆయా ఫ్యాక్టరీలో యజమానులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. స్టేట్ మైనింగ్ విభాగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సెజ్ పరిధిలో వాటర్, క్లీనింగ్, పవర్ సమస్యలు ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన ఏపీఐఐసీ చైర్మన్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డెవలప్ కమిషనర్ కెవి ప్రసన్నకుమార్, స్పెసిఫైడ్ ఆఫీసర్ మహమ్మద్ అస్లాం ఉస్మాని, ప్రివెంటివ్ ఆఫీసర్ వంశీ రాఘవేంద్ర, సత్యా గ్రానైట్స్ ఓనర్ సుధాకర్, అంజలి గ్రానైట్ ఓనర్ మహేష్, జ్యోతి రాక్స్ శ్రావణ్, వివిధ ఫ్యాక్టరీల యజమానులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా సాధనతో ఆత్మవిశ్వాసం

- కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

- ఉత్సాహంగా యోగాసన ప్రదర్శన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

యోగా సాధన ద్వారా ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక పిఎన్ఆర్ మినీ స్టేడియంలో ఇండియన్ యోగా అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పతాంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఒంగోలు మండలంలోని 10 ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులతో 108 పర్యాయాల సూర్య నమస్కార ప్రదర్శన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరితో కలిసి కలెక్టర్ దినేష్ కుమార్ యోగాసనాలు సాధన చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా మనలో క్రమశిక్షణ ఏర్పడుతుందని, విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఒంగోలు మండలంలోని విద్యార్థులతోనే ఈ కార్యక్రమం నిర్వహించామని, వచ్చే ఫిబ్రవరి నెలలో నాలుగు మండలాలలోని రెండు వేల మంది విద్యార్థులతో ఒంగోలులో భారీ స్థాయిలో యోగాసన కార్యక్రమాన్ని నిర్వహించేలా

యోగాసన ప్రదర్శనలో పాల్గొన్న కలెక్టర్

ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. పతంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా విద్యార్థులకు యోగాసనాలలో శిక్షణ ఇచ్చామన్నారు. భవిష్యత్తులో మద్దిపాడు, కొత్తపట్నం, ఎస్.ఎన్.పాడు మండలాల్లోనూ సూర్య యజ్ఞం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిటిసి ఆర్.సుశీల, ఆయుష్ విభాగ ఆర్‌డిడి పద్మజాతి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు కూడా పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కె.చంద్రశేఖర్, యోగా శిక్షణ బంద సభ్యులు తాతా ప్రసాద్, జనార్ధన్, కిరణ్, కిషోర్, జయలక్ష్మి, లీలారాణి పాల్గొన్నారు.

'సురక్ష'తో నాణ్యమైన వైద్యం..

జమ్ములపాలెం వైద్యశిబిరంలో వరికూటి

ప్రజాశక్తి-టంగుటూరు

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందుతుందని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలోని పలువురు రోగులతో వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ 'డాక్టర్లు బాగా చూస్తున్నారా.. మందులు ఇస్తున్నారా.? అని అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలకు ఎలాంటి అనారోగ్యం వచ్చినా అన్ని టెస్టులు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేస్తారని, దీనివల్ల కొన్ని వేల రూపాయలు నిరుపేదలకు ఆదా అవుతుందని అశోక్ బాబు అన్నారు. వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన పలు కౌంటర్ల ద్వారా స్పెషలిస్ట్ వైద్యులు 372 మంది రోగులకు పరీక్షలు చేసి.. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జమ్ములపాలెం సర్పంచ్

మందులు అందజేస్తున్న వరికూటి

రావూరి స్నేహ, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంపీడీఓ పి రత్నజ్యోతి, వైద్యాధికారులు డాక్టర్ ఎస్ ప్రసాద్ బాబు, డాక్టర్ జి బాలాజీ అశోక్, రిమ్స్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ గౌతమి, పంచాయతీ కార్యదర్శి యు అరుణకుమారి, వీఆర్వో డి నందకుమార్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ షేక్ సైదాబీ, ఎంఎల్‌హెచ్‌పీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

12న వాహనాలకు వేలం

ప్రజాశక్తి-ఒంగోలు

పనులు చెల్లించకుండా తిరుగుతూ.. రవాణా శాఖ అధికారుల దాడులలో పట్టుబడి నిర్బంధంలో ఉన్న 67 వాహనాలకు ఈ నెల 12న వేలం నిర్వహించనున్నట్లు ఉప రవాణా కమిషనర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వాహన యజమానులు, ఫైనాన్షియర్లు తమ వాహనాలకు చెల్లించాల్సిన పన్నులు, అపరాధ రుసుం చెల్లించి.. అక్టోబర్ పదిలోపు విడుదల చేయించుకోవాలన్నారు. లేకుంటే వాహనాలను 12న దర్శి యూనిట్ ఆఫీసులో వేలం వేస్తామన్నారు.

సాగర్ కవాచ్‌పై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

సముద్ర తీర ప్రాంతంలో సాగర్ కవాచ్ పై మత్స్యకారులకు మెరైన్ పోలీసులు శనివారం అవగాహన కల్పించారు. రామాయపట్నం మెరైన్ సీఐ కిషోర్‌కుమార్ మత్యకారులతో సమావేశమయ్యారు. ఈనెల 10. 11 తేదీల్లో సాగర్ కవాచ్ కార్యక్రమం గురించి ముందుగా మత్స్యకారులకు వివరించారు. వీరి వెంట ఎస్సైలు మస్తాన్ షరీఫ్, ఈశ్వరయ్య ఉన్నారు.

డిఎల్‌పిఆర్‌ఒగా దుర్గాప్రసాదరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాచార పౌర సంబంధాల శాఖలో డివిజినల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (డీ.ఎల్.పీ.ఆర్.వో)గా దాసరి దుర్గాప్రసాదరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకూ జిల్లా కార్యాలయంలో సహాయ పౌర సంబంధాల అధికారి (ఏ.పీ.ఆర్.వో)గా పనిచేస్తున్న ఆయనకు అదే కార్యాలయంలో డివిజినల్ పబ్లిక్ రిలేషన్స్ అధికారిగా ప్రమోషన్ వచ్చింది. బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ప్రమోషన్ పొందిన దుర్గాప్రసాదరావును కార్యాలయ సిబ్బంది, కలెక్టరేట్ ఉద్యోగులు అభినందించారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దుర్గాప్రసాదరావు

ప్రతి ఇంటికీ ఉచిత వైద్యం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సురక్షంగా ఉండాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేశారని ఏపీ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని పి.తక్కెళ్ళపాడులో జగనన్న ఆరోగ్య సరక్ష మెడికల్ క్యాంపును ఆయన పర్యవేక్షించారు. కంటి వ్యాధి బాధితులకు స్వయంగా కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. ప్రజలకు సేవ చేస్తున్న వైద్య సిబ్బంది, వాలంటీర్లు ఏఎన్ఎం, ఆశావర్కర్లు ప్రతి ఇంటికీ వెళ్లి.. క్యాంపునకు తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని అశోక్‌బాబు అభినందించారు. క్యాంపునకు వచ్చిన ప్రతి ఒక్కరినీ డాక్టర్ల వద్దకు తీసుకెళ్లి స్వయంగా వారికి వైద్యపరీక్షలు చేయించి.. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న మందుల గురించి పేషెంట్లకు తెలియజేశారు. మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేసిన జగనన్న పౌష్టికాహారం విశిష్టతను తెలియజేసి, బాలమతం చిన్నారికి తినిపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న అశోక్‌బాబు

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

33కెవి విద్యుత్ లైన్ ఉప్పలపాడు నుండి చీమకుర్తి లైనులో పిఎంఐ పనులు ఆదివారం జరగుతున్నట్లు విద్యుత్ ఏఈ వి.శ్రీనివాసరావు తెలిపారు. దీని వల్ల ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు చెప్పారు. చీమకుర్తి మరియు నార్త్ సబ్‌స్టేషన్ పరిధిలోని చీమకుర్తి, ఆర్ఎల్‌పురం ప్రాంతంలోని గ్రానైట్ పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగుతోందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చంద్రబాబుకి మద్దతుగా కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి మద్దతుగా శనివారం రాత్రి తెలుగుదేశం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 'కాంతితో క్రాంతి' అనే కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలో భాగంగానే చంద్రబాబునాయుడును జైలుకు పంపించడం జరిగిందని, తప్పు చేయకుండానే జైలుకుపోయిన చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని వివరించారు. క్యాండిల్ ర్యాలీ నిర్వహించి.. మద్దతు ప్రకటించారు. మాజీ వైస్ ఎంపీపీ కూనపురెడ్డి వెంకట హైమావతి ఆధ్వర్యంలో మహిళలతో

కొవ్వొత్తులతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, మించల బ్రాహ్మయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-చీమకుర్తి: నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రాబ్యాంకు పక్కన దీక్షలు నిర్వహించారు. నియోజకవర్గంలోని సంతనూతలపాడు, గుమ్మళంపాడు, సమతానగర్‌లకు చెందిన మహిళలు భారీ సంఖ్యలో దీక్షల్లో పాల్గొన్నారు. సాయంత్రం సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. నిమ్మరసం అందజేసి దీక్షలు విరమింపజేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి సుబ్బారావు, మద్దినేని హరిబాబు, తన్నీరు శ్రీనివాసరావు, రంపతోటి అంకారావు, జి రాఘవరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, ఉన్నం సుబ్బారావు, నార్నె మాధవి, హూస్సేన్‌ఖాన్, నారాయణ చౌదరి, రావిపాటి శ్రీను, కాటేపల్లి యలమంద పాల్గొన్నారు.

అన్నవరపు జయంతి సభలో మాట్లాడుతున్న సాయిబాబు

పుండరీకాక్షుడి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - బాపట్ల

విద్యా వ్యాప్తితోనే నవ సమాజ నిర్మాణం జరుగుతుందనే కాంక్షతో బాపట్ల ప్రాంతంలో విద్యావ్యాప్తికి అన్నవరపు పుండరీకాక్షుడు విశేషంగా కృషి చేశారని మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డి చక్రపాణి అన్నారు. అన్నవరపు పుండరీకాక్షుడి 175వ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎవివి ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జయంతి సభలో చక్రపాణి మాట్లాడారు. 1913లోనే బాలికా పాఠశాల స్థాపనకు 13ఎకరాల స్థలాన్ని దానం చేసి విద్యావ్యాప్తికి పాటుపడిన విద్యా దాత అన్నారు. ఆర్ట్స్ కళాశాల స్థాపనకు ఆయన ఏర్పరిచిన నిధి రూ.50వేల విరాళంగా ఇచ్చారు. అభ్యుదయ భావాలు గల పుండరీకాక్షుడి జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని అన్నారు. పట్టణ నడిబొడ్డున ఎవివి పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులకు విద్యాదానం చేసిన అన్నవరపు సేవలు మరువ రానివని చెప్పారు. ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యు జికె మూర్తి అధ్యక్షత వహించిన సభలో ఫోరమ్ కార్యదర్శి పిసి సాయిబాబు, పాఠశాల హెచ్ఎం ఎస్వీఆర్ ప్రసాద్, జనచైతన్య వేదిక అధ్యక్షుడు వి లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ బాపట్ల జిల్లా నూతన కమిటి నియామకం

మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

వచ్చే ఎన్నికల్లో మాదిగలకు 15అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలను కేటాయించాలని ఎపీ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్లో శనివారం జరిగిన ఎంఆర్‌పిఎస్ జిల్లా సమావేశంలో తీర్మానం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలకు సముచిత ప్రాధాన్యత దక్కేలా పోరాటం చేయాలని కోరారు. మాదిగల సత్తా ఏమిటో నిరూపించాలని అన్నారు. బలమైన నాయకత్వంతో మాదిగలు వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొని రావాలని కోరారు. మాదిగలకు మాట ఇచ్చి తప్పించుకునే ప్రభుత్వాలకు ఈ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. మాదిగలను విస్మరిస్తే ఏ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవనే వాస్తవాన్ని నిరూపించాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా బలసాని రామకృష్ణను నియమించారు. జిల్లాలో మాదిగల పోరాటాలను బలోపేతం చేసే దిశగా నూతన కమిటీ పని చేయాలని కోరారు. పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భారత జాతీయ దళిత క్రైస్తవ అధ్యక్షుడు అట్లూరి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని కొప్పెరపాడు పంచాయతీ ఆఫీసు వద్ద విజయవాడ హెల్ప్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 3గంటలకు ఉచిత గుండె వైద్య పరీక్షలు చేస్తారని హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. ఆయాసం, గుండె దడ, గుండె నొప్పి, గుండె బరువుగా ఉండడం, తల తిరగడం, ఎడమ చేయి లాగటం, ఎక్కువ కాలంగా బిపి, షుగర్ ఉన్న వారికి ఎంతో ఖరీదైన గుండె స్కానింగ్ పరీక్షలు ఇసిజి, ఎకో స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. వైద్య సహాయం అవసరమైన పేదలు, పరిసర ప్రాంత ప్రజలు వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. శిభిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి తమ వైద్యశాలలో రాయితీపై ఉన్నత వైద్యం అందిస్తారని తెలిపారు.

ఆరోగ్య సురక్షతో ఇంటి వద్దకే వైద్యసేవలు

జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ఎంఎల్యే రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ప్రజల అరోగ్య భరోసా జగనన్న అరోగ్య సురక్షని ఎంఎల్ఎ కొన రఘుపతి అన్నారు. మండలంలోని చెరువు జమ్ములపాలెంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ముందుగా వైద్యపరీక్షలు చేసి ప్రజల అరోగ్య పరిస్తితి తెలుసుకుని అరోగ్య సమస్యలు ఉంటే తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించే కృషి చేస్తున్నట్లు తెలిపారు. తొలి దశలోనే రోగాన్ని గుర్తించడం వలన మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం ప్రజలకు అరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రేపల్లె : పేదలకు చేరువులో వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని సర్పంచ్ దారం విజయ్ అన్నారు. మండలంలోని పెనుమూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ఆయన శనివారం ప్రారంభించారు. శిబిరంలో కార్పొరేట్ వైద్య శాలలకు ధీటుగా వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. 700మందికి పైగా వైద్యం అందించారు. తహశీల్దారు శ్రీచరణ్, ఎంపిడిఒ శివపార్వతి, ఈఒపిఆర్డి మల్లికార్జునరావు, ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.

కర్లపాలెం : ప్రజలందరి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. మండలంలోని పాత నందాయపాలెంలోని సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి కావూరి చిట్టెమ్మ, జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ ఏడుకొండలు, ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు, నాయకులు మందపాటి పరమానంద కుమార్, కావూరి శ్రీనివాసరెడ్డి, పేరాల వెంకట సురేష్, అయ్యప్పరెడ్డి, ఆట నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని గాజులంక గ్రామంలోని సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఆరోగ్య సమస్యలున్న ప్రజలకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మొత్తం 436మంది పరీక్షలు చేయించుకోగా 250మంది మహిళలు, 186మంది పురుషులు, ఇద్దరు గర్భిణీ స్త్రీలు, ఏడుగురు స్కూల్ పిల్లలు, 86మంది కంటి వెలుగు పరీక్షలు చేయంచుకోగా ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమణ, ఎంపిడిఒ ఐ సత్యనారాయణ, సర్పంచి సనక వెంకట్రావు, ఇఒఆర్‌డి సిహెచ్ రవిబాబు పాల్గొన్నారు.

సురక్ష మందుల కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

భట్టిప్రోలు : మండలంలోని పెదలంక సచివాలయంలో పెసర్లంక, చింతమోటు, పెదలంక గ్రామాల ప్రజలకు పెసర్లంక ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల సర్పంచులు గుమ్మడి శంకర్రావు, వేములపల్లి శ్రీరంజని, వేములపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి పర్యవేక్షించారు. వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సిహెచ్ రామలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యులు వైద్య చికిత్సలు చేశారు. సురక్ష ద్వారా ప్రభుత్వం చేస్తున్న ఉచిత వైద్య పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి డివి లలితకుమారి అన్నారు. కార్యక్రమాలలో ఎంపిటిసి నన్నిపాముల చంటి, తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ గుమ్మ చంద్రశేఖర్, భట్టిప్రోలు, సురేపల్లి పిఎస్ఎస్ చైర్మన్లు గుమ్మడి సాంబశివరావు, గోవర్ధనగిరి శేషాచలా శ్రీనివాసరావు (చిన్న బుజ్జి), మండల అధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.

వేటపాలెం : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టినట్లు వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. వేటపాలెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ పోతుల సునీత సురక్ష శిబిరాన్ని సందర్శించి వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన స్టాల్స్ లోని పౌష్టికార ఆహారాన్ని రుచి చూసి అంగన్వాడీ టీచర్లను ప్రశంసించారు. కార్యక్రమంలో వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలదేవి, మండల ప్రత్యేక అధికారి జై రాజాదిబోరా, తహశీల్దారు యు అశోకవర్ధన్, పిఓఆర్డి శ్రీలక్ష్మి, వెలుగు ఎపిఎం గోదాటి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖరరెడ్డి, డాక్టర్ బాలరాజు, వైసిపి నాయకులు బొడ్డు సుబ్బారావు, అందే కృష్ణ, జిడుగు మస్తాన్, పల్లపోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని అడుసుమల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. చెరుకూరు పిహెచ్‌సి డాక్టర్ గౌతమ్, డాక్టర్ మైత్రేయి, గుంటూరు ఎన్ఆర్ఐ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ జి అనిల్, పిల్లల డాక్టర్ జి మౌనిక, ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల డాక్టర్ జి నాగరాజు వైద్యపరీక్షలు చేశారు. 380 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపిప మేక ఆనందకుమారి, ఎంపిడిఒ వి ప్రద్యుమ్నకుమార్, ఎంఇఒ వెంకటరామయ్య, పంచాయితీ కార్యదర్శి కె లక్ష్మినరసయ్య, సర్పంచి చెన్నుపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు పర్యవేక్షిస్తున్న వైసిపి ఇన్‌చార్జి వెంకటేష్‌బాబు

చీరాల : ప్రజలందరికీ వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అమలు చేస్తుందని వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని తోటవారిపాలెం సచివాలయం2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని ఆయన సందర్భించారు. వైద్యశిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దారు జె ప్రభాకరరావు, ఎంపిడిఓ నేతాజీ, వైసిపి మండలం అధ్యక్షులు ఆసాధి అంకాలరెడ్డి, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శివ పార్వతి, నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్ర శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీను, అందే సాంబశివరావు, గోలకారం సాంబశివరావు, గుమ్మడి చిన్నబాబు, బుర్ల మురళి, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, కొండవీటి శ్రీను, డేగల వెంకటేశ్వర్లు, గండూరి వెంకట్రావు, పిట్టు పోలయ్య, శీలం వెంకటేశ్వరమ్మ, గుత్తి శ్రీనివాసరావు, మేడికొండ బాబురావు, మురికిపూడి శంకర్, చెన్నంశెట్టి హరి, దామర్ల నరసింహారావు, భోగిరెడ్డి నాగరాజురెడ్డి, తోట కోటేశ్వరరెడ్డి, బోదాటి చంద్రశేఖర్, ఎపిఎం సుబ్బారావు పాల్గొన్నారు.

వరిలో చీడపీడల నివారణకు 'బీజామృతం'

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

ఆర్‌బికె వద్ద బీజామృత కషాయం తయారీ

మండలంలో నక్కబొక్కలపడు రైతు భరోసా కేంద్రం వద్ద వరి నారుమళ్ల పోసే రైతులుకు అందుబాటులో ఉంచేందుకు బీజామృతం తయారు చేసే విధానంపై శనివారం అవగాహన నిర్వహించారు. బీజామృతంతో అన్ని రకాల పంటలకు వితనసుద్ది చేయవచ్చని తెలిపారు. దీనివల్ల 80రకాల చీడపీడల నుండి మొక్కను కాపాడుతుందని తెలిపారు. వేరు పురుగు ఆశించకుండా నివారిస్తుందని తెలిపారు. రైతులు అందరూ సేంద్రియ పద్దతిలో విత్తనాలు శుద్ధి చేసుకుని విత్తుకోవాలని ఏపీ సీఎన్ఎఫ్ ప్రాజెక్ట్ రైతులకు వివరించారు. ఆవుపెడ 5కేజీలు, ఆవుమూత్రం 5లీటర్లు, సున్నం 50గ్రాములు, పిడికెడు పుట్టమట్టి ఒక బకెట్లో 20లీటర్ల నీరు, అవుమూత్రం, సున్నం కలిపి పోసుకోవాలని తెలిపారు. పేడని ఒక పలుచని గుడ్డలో మూటకట్టి ఆ బకెట్‌లో వేలాడదీయాలన్నారు. ఒక రాత్రి ఉంచి ఉదయాన్నే పేడ మూటని బాగా పిండి బయటకు తీసి ఆ మిశ్రమాన్ని వడపోసుకో కొని విత్తనాలుపై చల్లి నీడలో కొంచెం ఆరబెట్టి విత్తు కోవాలని తెలిపారు. నారు అయితే బీజామృతంలో ముంచి నాటుకోవాలని తెలిపారు. దీనివలన మొలకశాతం బాగా వస్తుందన్నారు. విత్తనాల నుండి సంక్రమించే వ్యాధులు నివారిస్తుందని తెలిపారు. వేరు పురుగులు నియంత్రించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. చీడపీడలు నివారణ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనిదేన ఐసిఆర్పిలు శ్రీదేవి, రాంబాబు, ప్రతాప్, సోనియా, యమునా, అనూష, ఎల్2 నాగూర్ వలి, ఎల్1 చల్లగుండ్ల, కల్పన పాల్గొన్నారు.

నల్లమెతువారిపాలెంలో పశువిజ్ఞాన బడి

ప్రజాశక్తి - కర్లపాలెం

పశుసంరక్షణపై శిక్షణ ఇస్తున్న ఎడి శంకరరావు

పాడి పరిశ్రమ అభివృద్ధి, పశువులకు సోకే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరక్టర్ శంకరరావు అన్నారు. మండలంలోని నల్లమెతువారిపాలెంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. పశువుల పోషణ గురించి, పశువుల తిరిగి పోర్లుట, పశు గ్రాసం ప్రాముఖ్యత, ప్రభుత్వ సబ్సిడీ ద్వారా లభించే సమీకృత దాణా గురించి, అదే విధంగా నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఆట్ల బాల శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.ద

వరలక్ష్మి టీచర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అన్నదానం చేస్తున్న పూర్వ విద్యార్థులు

స్థానిక శ్రీ శాంతినికేతన్ పబ్లిక్ స్కూలు ఏర్పాటు చేసి అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఆవులమంద వరలక్ష్మి టీచర్ సేవలు మరువ లేనివని పూర్వ విద్యార్థులు కొనియాడారు. వరలక్ష్మి 7వ వర్ధంతి సందర్భంగా సినిమా హాలు రోడ్డులో 200మందికి అన్నదానం చేశారు. ప్రతిఏటా అన్నదానం చేస్తున్నామని కుటుంబ సభ్యులు వివరించారు. కార్యక్రమం లో ఆవులమంద సుబ్బయ్య మాష్టారు, కుమారులు రామకృష్ణ, కిరణ్‌కుమార్, పూర్వ విద్యార్థులు షేక్ అజీమ్, షేక్ ఇంతియాజ్, ఆర్టీసి కంట్రోలర్ షేక్ బాబు పాల్గొన్నారు.

వినూత్నంగా టిడిపి నిరసన కార్యక్రమాలు

బాపట్లలో కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటానికి తాము సైతమంటూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇనగంటి గాంధీ, రావి సుందరారెడ్డి, ఏపూరి భూపతిరావు, గొలపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దంకి : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం రిలే నిరాహార దీక్షలో టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగినేని రామకృష్ణ, మండలం అధ్యక్షులు కటారు నాగేశ్వరరావు, కరి పరమేష్, జొన్నలగడ్డ గోపి, కొటికల పూడి సర్పంచ్ పోనాటి విక్రం, పెండ్యాల రామాంజ నేయులు, కరి రామారావు, శ్రీను, నూతి మాధవి, గొట్టుపాటి ఆదిలక్ష్మి, కోవూరు రత్తమ్మ, మన్నం అంజమ్మ, కొండలు దీక్ష చేశారు. టిడిపి పరిశీలకులు పటాన్ షమీం ఖాన్ దీక్ష కండువాలు వేసి దీక్ష ప్రారంభించారు. ప్రభుత్వ శవయాత్ర నిర్వహించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. పాడె మోస్తూ వినూత్న నిరసన ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోగులమూడి రాజశేఖర్, మానం మురళీమోహన్ దాస్, బండారుపల్లి శీను, దామ సురేంద్ర, పరిటాల పవన్, తోపూరు మురళీకృష్ణ ,గోరంట్ల శ్రీను, ఉప్పుటూరు పవన్, చింత వెంకటేశ్వరరెడ్డి, ఎం గోపాలకృష్ణమూర్తి, పిసిహెచ్ కోటయ్య పాల్గొన్నారు.

కారంచేడు : చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ స్థానిక టిడిపి కార్యాలయంలో నిరసన దీక్షలు శనివారంతో 29వ రోజుకు చేరాయి. అంధకార చీకట్లను చీల్చుకొని చంద్రన్న కడిగిన ముత్యంలా బయటికి వస్తాడని, నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడి కోసం తాము అండగా నిలబడతామని మాజీ ఎఎంసి చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి అన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, మహిళా నాయకులు పాతూరి ఆదిలక్ష్మి, పోతిని వెంకటేశ్వర్లు, బొయిన శ్రీను, విరవల్లి పార్వతి, బొడావుల శివ, పాతూరి శివరాం, సాయి, అనిల్, వెంకటేష్, ఈసాల్, జాలయ్య, కొల్లా భాస్కర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

రేపల్లెలో ఒంటి కాలుపై నిల్చుని టిడిపి నేతల నిరసన

రేపల్లె : ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, వేధింపులకు పాల్పడటం సిగ్గుచేటని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన సామూహిక రిలే నిరాహార దీక్షలు 24వ రోజుకు చేరాయి. దీక్షలో నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, రేపల్లె మండలాలకు చెందిన టీడీపీ కాపు నేతలు, కార్యకర్తలు కూర్చున్నారు. చంద్రబాబుపై రాజకీయ కుట్రతో అక్రమ కేసులో ఇరికించారని ఆరోపించారు. తనకంటిన అవినీతి మరకను అందరికీ అంటించాలనే ఉద్దేశంతో అక్రమ కేసులు బనాయించారని అన్నారు. ప్రతిపక్ష నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి రాజకీయ లబ్ది పొందాలను కుంటున్నారని అన్నారు. దీక్షలో ఆర్ రామాంజనేయులు, పుషడపు కుమారస్వామి, కమతం శివ సుబ్రహ్మణ్యం, లక్ష్మోజీ, చింతల సుబ్బారావు, భీమా శ్రీనివాస్, కొలసాని రాము, సురేష్, శివ, రత్నరావు, అనగాని శివప్రసాద్, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, వై ధర్మతేజ పాల్గొన్నారు.

పర్చూరు : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పర్చూరు, మార్టూరులో మహిళలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ద్రోణాదుల గ్రామానికి చెందిన లక్ష్మి, తెలుగు మహిళ నాయకురాలు కవిత, బుల్లెమ్మ పాల్గొన్నారు. ఇంకొల్లు మండలం ఇడపలపాడులో మహిళలు దీపాలతో నిరసన తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు.

చీరాలలో కళ్లకు నల్లరిబ్బన్లతో మౌన ముద్రలో టిడిపి నిరసన

చీరాల : చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి రిమాండ్ విధించడం దుర్మార్గమని టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్ష శనివారంతో 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష శిభిరంలో బొగ్గుల పార్థసారథి, నిమ్మని వెంకట పిచ్చయ్య, పేరిశెట్ల బాలచంద్ర, గుత్తి వీరప్రసాదరావు, పిచ్చుక వెంకట సుబ్బారావు, పోలాని కోటేశ్వరరావు, ఎస్కె కరీముల్లా, బుర్ర రత్నరాజు, షేక్ సుభాని, ఎస్కె లాల్ అహ్మద్, గుత్తి లింగమూర్తి, తోట సాంబశివరావు, జంగిలి ఏడుకొండలు, బండారు మల్లికార్జున, నున్న జ్యోతి, రజిని, బుర్ర కవిత, నందం లావణ్య, నారాయణమ్మ, బుద్ధి దుర్గామల్లేశ్వరి, పడవల లలిత, ఆకురాతి సుజాత, దేవన విజయలక్ష్మి దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, మద్దెన వెంకటేశ్వర్లు, కూరపాటి పూర్ణ, ఉసురుపాటి సురేష్, కౌతరపు జనార్ధనరావు, తోటకూర వెంకటేశ్వర్లు, నరాల తిరుపతిరాయుడు, దగ్గుబాటి వెంకట్రావు, దుడ్డు శామ్యూల్, తేలప్రోలు నాగేశ్వర్రావు, తోట సాంబశివరావు, పఠాన్ ఆయుబ్ ఖాన్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి -పంగులూరు

పంగులూరులో కొవ్వొత్తుల ర్యాలీ

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. **కారంచేడు :** చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా గ్రామంలో వైసిపి గుడ్డి ప్రభుత్వానికి కళ్ళు తెరిపిద్దామంటూ శనివారం రాత్రి ఎఎంసి మాజీ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్యచౌదరి ఆధ్వర్యంలో కరెంటు నిలుపుదల చేసి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. **బాపట్ల :** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని అప్పికట్ల, గుడిపూడి, బేతపూడి గ్రామాల్లో మహిళలు, టిడిపి నాయకులు శనివారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. టిడిపి ఇన్ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. **యద్దనపూడి :** మండలంలోని గన్నవరం, అనతవరం, పూనూరు, యద్దనపూడి గ్రామాల్లో శనివారం ఎంఎల్ఎ ఎలూరి సాంబశివరావు ఆదేశాలతో క్రొవ్వత్తులు, లైట్లతొ నిరసన వ్యక్తం చేశారు.

టిడిపి నేతలపై పోలీసుల నిర్భంధం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పోలీసుల అదుపులో టిడిపి నేతలు

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గుంటూరులో శాంతి ర్యాలీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో టిడిపి నాయకులు పాల్గొనకుండా భట్టిప్రోలు పోలీసులు టిడిపి నేతలను నిర్బంధించి స్టేషన్లో ఉంచారు. టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, కనపర్తి సుందర్రావు, సిరాజుద్దీన్, ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, గొట్టుముక్కల లెనిన్‌ను నిర్బంధించారు. సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లోనే ఉంచారు.

చెరుకుపల్లి : టిడిపి, జనసేన, సిపిఐ పిలుపు మేరకు గుంటూరులో చేపట్టిన శాంతి ర్యాలీకి వెళ్లకుండా స్థానిక టిడిపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కొందరిని గృహ నిర్బంధం చేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఎంఆర్‌కె మూర్తినీ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. ఆప్కో మాజీ డైరెక్టర్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకులు దివి రాంబాబును హౌస్ అరెస్ట్ చేశారు. గుంటూరులో ర్యాలీకి అనుమతి లేదని, మీరు వెళ్ళకూడదని పోలీసుల ఆధీనంలో ఉంచారు.

ప్రజాసమస్యలపై టిడిపి పోరుబాట

ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల టిడిపి ఆధ్వర్యంలో శనివారం మూడో విడత పోరుబాట చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ మహాత్మా గాంధీ ఎస్టి కాలనీ చుట్టుపక్కల నిల్వ ఉంటున్న మురుగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా మాట్లాడుతూ భట్టిప్రోలు పోరుబాట కార్యక్రమాన్ని గత నెల రోజులుగా వాయిదా వేశామని తెలిపారు. మహాత్మా గాంధీ ఎస్టి కాలనీ చుట్టుప్రక్కల సుమారు 400కుటుంబాలు నివసించే ప్రాంతంలో మురుగునీరు తరలించేందుకు టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి నక్కా ఆనందబాబు సహకారంతో రూ.50లక్షల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుత వైసిపి పాలనలో మురుగు సమస్య పరిష్కరించలేదని అన్నారు.

అందుబాటులో జొన్న పశుగ్రాసం విత్తనాలు

ప్రజాశక్తి - రేపల్లె

పశువైద్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు పోషకులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. మండలం లోని రైతు భరోసా కేంద్రాలలో పశు గ్రాసానికి సంబంధించిన జొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులకు 70శాతం రాయితీతో విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. జొన్న పైరు పశువులకు ఎంతో శ్రేష్టం అన్నారు. ఈ గ్రాసాన్ని ఉపయోగించటం ద్వారా పశువులకు ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. పాల నాణ్యత పెరుగుతుందని అన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలలో రూ.500లకే పెయ్యా దూడల సేమన్ ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పశు సంక్షేమ పథకాలను ఉపయోగించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.

క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం విద్యార్థులు

ప్రతిభ చాటిన సెయింట్‌ఆన్స్ విద్యార్థులు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు క్రికెట్ జాతీయ స్థాయి పోటీలలో విన్నర్స్ గా నిలిచినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. గుంటూరు కెహెచ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కాలేజీలో ఇటీవల జరిగిన సంకల్ప్ – 2323 సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ పోటీలలో వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 22జట్లుతో పోటీపడి సెయింట్ ఆన్స్ కాలేజ్ జట్టు ఎస్ఆర్‌కె ఇనిస్టిట్యూట్ జట్టుపై ఫైనల్స్ లో గెలిచి విన్నర్స్ నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. వాలీబాల్ జట్టులో మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి, తేజా, హరికృష్ణా, రెడ్డి, విష్ణు, ఆంద్రూస్, సాయి, రేవంత్, సాయికృష్ణ, శ్రీను జట్టు పోటీలలో పాల్గొన్నట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. క్రికెట్ పోటీలలో 20జట్లుతో పోటీపడి తమ విద్యార్థులు గుంటూరు ఆర్‌విఆర్ అండ్ జేసి జట్టుపై ఫైనల్స్ లో విన్నర్స్ గా గెలుపొందారని తెలిపారు. క్రికెట్ జట్టులో వెంకటేష్, నవీన్, రేవంత్, అరుణ్, రోహన్, వసీం, లోకేష్, వినయ్, లక్ష్మణ్, విజయ్, సౌమిత్, రేవంత్, శివకిరణ్ జట్టు విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, వివిధ విభాగాల హెచ్ఒడిలు అభినందించారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జన్మదిన కేక్ తినిపిస్తున్న నేతలు

వేమూరు ఎఎంసి మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు జన్మదినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కొల్లూరు వైసిపి కార్యాలయంలో పలువురు నాయకులు కేక్ కట్ చేసి బుల్లిముంతకు తినిపించారు. బుల్లిముంత ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు రూపురేఖలు మారాయని అన్నారు. మంత్రి నాగర్జున సహకారంతో మార్కెట్ యార్డ్ మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బొల్లిముంత కోరారు. కార్యక్రమంలో నాయకులు వేల్పురి బాలసుబ్రమణ్యం, నాగేశ్వరరావు, వేమూరు, కొల్లూరు మండలాల వైసిపి నాయకులు ఉన్నారు.

పిజియో థెరఫీ పరికరాలు బహుకరించిన బాలచందర్

పిజియోథెరపీ సేవలు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని విద్యాధికారి వాహిలా చౌదరి అన్నారు. మండలంలోని నాగులపాడుకు చెందిన ఎన్ఆర్ఐ గార్లపాటి బాలశంకర్ ఫిజియోథెరపీ రూముకు టెన్స్ పరికరాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పరికరం వలన నరములకు సంబంధించిన నొప్పులు, వెన్నుపూసా నొప్పులు, పక్షవాతం నొప్పులు నివారించవచ్చుని ఫిజియోథెరపిస్తూ ప్రదీప్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పివి కిరణ్, సిహెచ్ భార్గవ, కె అనూష, ఎ అనిత జ్యోతి, జి ప్రదీప్తి పాల్గొన్నారు.

పెరటి కోళ్లు చనిపోయాయి..

- డ్వాక్రా మహిళలను బెదిరించి.. బుధవారం కోళ్లు పంపిణీ
- శనివారం అవి మృతి
- అధికారుల తీరు పట్ల విమర్శలు

మృతిచెందిన పెరటి కోళ్లు

ప్రజాశక్తి-శింగరాయకొండ

డ్వాక్రా మహిళలకు అధికారులు అదిరించి బెదిరించి ఇచ్చిన కోళ్లు రెండు రోజుల తర్వాత చనిపోవడం జరిగింది. చిత్తూరు జిల్లా ప్రాంతం నుంచి డ్వాక్రా మహిళలకు టార్గెట్లు ఇచ్చి మరి జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులకు డ్వాక్రా మహిళలకు టార్గెట్లు పెట్టి గ్రూపులు వారిగా అదిరించి బెదిరించి పంపిణీ చేశారు. ప్రతి గ్రూప్ నుంచి రూ.5వేలు చొప్పున అధికారుల వసూలు చేసి పెరటి కోళు 12 చొప్పున పంపిణీ చేశారు. కొందరు డ్వాక్రా మహిళలు ఆ కోళ్లు మాకొద్దు అంటూ బ్రతిమిలాడుకున్నా అధికారులు ఎవరు ఒప్పుకొని పరిస్థితి. వీటిని బుధవారం శింగరాయకొండ డ్వాక్రా నుంచి మహిళలకు పంపిణీ చేశారు. ఇది ఒక శింగరాయకొండ మండలంలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా డ్వాక్రా మహిళలను అదిరిచే బెదిరించి కోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన కోడి ఒక్కోటి రూ.416లు ధర పడగా, బయట మార్కెట్లో రూ.300లు మాత్రమే ధర పడుతున్నది. ఈ విధంగా తమను బెదిరించి అధిక ధరలకు కోళ్లను అంటగట్టారని డ్రాక్రా మహిళలు ఆరోపణలు చేస్తున్నారు. ఇది ఎలా ఉంటే బుధవారం నాడు పంపిణీ చేసిన కోళ్లు శనివారం నాటికి చనిపోవడం కూడా జరిగిందని మరి కొంతమంది చెబుతున్నారు. చనిపోయే పెరటి కోళ్లు తీసుకొచ్చి తమ మొఖాన్న పడేసారని బ్యాంకుల్లో ఉన్న డబ్బులు డ్రా చేసుకొని కమిషన్లు తిన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఎలా ఉంటే డ్వాక్రా మహిళలకు పొట్టేలు కూడా పంపిణీ చేస్తామని చెప్పి సి ఎస్ పురం తీసుకొని వెళ్లి అక్కడ గొర్రెల కాపురం తో ముందే ఒప్పందాలు చేసుకొని 16000 విలువ చేసే పొట్టేలును 19000 వేల రూపాయలు కొనుగోలు చేసిన సంఘటన కూడా జరిగాయని ఆరోపణ వినిపిస్తున్నాయి. అదేవిధంగా బర్రెల కొనుగోలు విషయంలో కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి 60000 రూపాయలు విలువ చేసే బర్రెను ఒక లక్ష రూపాయలు చొప్పున బర్రెలు కొనుగోలు చేస్తున్నారు. ఇలా డ్వాక్రా మహిళలను అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళల చేత ఏదో ఒక రకంగా కొళ్లు బర్రెలు పొట్టేలు కొనించాలన్న నిర్ణయంతో అధికారులు అడుగులు వేస్తున్నారు. డ్వాక్రా మహిళలు మాత్రం ఇచ్చిన కోళ్లు మత్యువాతపట్టడంతో కట్టిన డబ్బులు వృధాగా పోతున్నాయని చెబుతున్నారు. అధికారులు మాత్రం కమిషన్లకు కక్కుర్తి పడి డ్వాక్రా మహిళలకు అన్నీ అంటగడుతున్నారని మహిళలు చెబుతున్నారు.

మాట్లాడుతున్న ఈదర అన్నపూర్ణ

ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయండి

యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లబ్ధిదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్న ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఒంగోలు, మద్దిపాడు, కొండపి, టంగుటూరు ప్రాజెక్టుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ లబ్ధిదారులకు నష్టం కలిగించే ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలన్నారు. ఫోన్లు పని చేయకపోయినా, సిగ్నల్ లేకపోయినా పదేపదే లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రాలకు తిరగవలసి వస్తోందన్నారు. తద్వారా లబ్ధిదారులకు ఇబ్బంది అవుతుందని, అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఎలాంటి వేతనాలు ఇస్తున్నారో వారి కన్నా రూ.1000 అదనంగా ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ.13,600 వేతనం, ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా పిఆర్‌సి, ఐఆర్ 5 శాతం, ఉద్యోగ విరమణ అయిన అంగన్‌వాడీ వర్కర్‌కు రూ.2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు, ఆసరా పెన్షన్, 65 సంవత్సరాల సర్వీసు ఇవన్నీ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇవన్నీ అమలు చేయాలని ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళితే ఆయన అర్జీ తీసుకోవడానికి సిద్ధంగా లేరన్నారు. కనీసం పోరాటాలు కూడా చేసుకోకుండా పోలీసులను ఉపయోగించి అర్ధరాత్రి పూట మహిళలని అరెస్టు చేసి.. పోలీసుస్టేషన్‌లో పెడుతున్నారని, ఇది చాలా దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, లేకపోతే పెద్దఎత్తున పోరాటానికి దిగుతారని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా ఉదయం 9 నుంచి 4 గంటల వరకు పేద ప్రజానీకానికి సేవలు చేస్తున్నారని, వాళ్ళ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీల పోరాటా నికి మద్దతుగా సిఐటియు ముందుండి నడి పిస్తుందన్నారు. సమావేశంలో నాయకులు జయప్రద, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకరన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..

కలెక్టర్ రంజిత్‌బాషా

శంకరన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పేదల పెన్నిధిగా గొప్ప పేరుగాంచిన కలెక్టర్ శంకరన్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. బాపట్ల కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ శంకరన్ విగ్రహాన్ని మానవ వనరుల అభివద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్, విశ్రాంత ఐఎఎస్ అధికారి డి.చక్రపాణి, కలెక్టర్ రంజిత్‌బాషా కలిసి శనివారం ఆవిష్కరించారు. శంకరన్ ఆశయాలకు అనుగుణంగా పేదలందరికీ సహాయం చేయడమే లక్ష్యంగా అధికారులు కషి చేయాలన్నారు. మానవ వనరుల అభివద్ధి సంస్థను ఏర్పాటుచేసిన చక్రపాణి అదే బాటలో నడుస్తున్నారని చెప్పారు. పేదలకు విస్తత సేవలు అందించిన శంకరన్ విగ్రహాన్ని బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు.

పేదల అభ్యున్నతి కొరకు నిస్వార్ధ సేవలు అందించిన శంకరన్ నేటి సమాజానికి ఆదర్శప్రాయుడిగా నిలిచారని మానవ వనరుల అభివద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్, విశ్రాంత ఐఎఎస్ అధికారి డి చక్రపాణి తెలిపారు. నిరుపేదల సౌభాగ్యం కోరుతూ ఆయన చేసిన కషి ఐఎఎస్ సర్వీస్ లకే వన్నె తెచ్చి పెట్టిందన్నారు. సమాజంలో పరిణామాలను గుర్తించి, ప్రణాళికాబద్ధంగా సామరస్య పాలనను ప్రజలకు అందించారన్నారు. పేదలకు ఎంతో మేలు చేయాలనే దక్పథంతో ఒకే సంవత్సరంలో 125 జీవోలను రూపొందించి అమలు చేశారన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల ఉపప్రణాళిక ఏర్పాటు కోసం ఆయన చేసిన కషి వర్ణించలేనిదన్నారు. బొగ్గు పరిశ్రమను జాతీయం చేశారన్నారు. సఫాయి కర్మచారుల వత్తి సమాజం నుంచి తొలగించడానికి ఎంతో కషి చేశారని వివరించారు. మావోయిస్టులు తమ వత్తిని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి రావాలని ఎన్నో అవకాశాలు కల్పించారని చెప్పారు. నెల్లూరు కలెక్టర్ గా శంకరన్ పనిచేసిన సమయంలో పేదలు బాగు పడాలని, ముఖ్యంగా ఎస్సీల విద్యాభివద్ధికి ఆయన చేసిన కృషిని వర్ణించారు. పేదల పక్షపాతి అధికారిగా శంకరన్ చెరగని ముద్ర వేసుకున్నారని, మంచి సేవలతో అందరికీ మార్గదర్శులయ్యారన్నారు. శంకరన్ ఆశయాలను పుణికి పుచ్చుకుని కలెక్టర్ రంజిత్ బాషా నిరంతరం పేదల కొరకు పని చేస్తున్నారని కితాబిచ్చారు. అనంతరం కలెక్టర్ కు శాలువలు కప్పి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల అధ్యక్షులు డాక్టర్ పి.సి.సాయి బాబా, కలెక్టరేట్ ఏవో గోపికష్ణ, న్యాయవాది షేక్ బాషా, చారువాక, నూకతోటి బాబురావు, కోటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జివి బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వృద్ధుల దినోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న డిఆర్‌ఒ శ్రీలత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక స్పందన సమావేశ మందిరంలో జిల్లా వికలాంగులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు వృద్ధులకు ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి వారి సంక్షేమం కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు. అమలు చేస్తున్న చట్టాలను వివరించారు. శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన మాట్లాడుతూ వద్ధులు తమ జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని జీవనం సాగిస్తారని, అదే స్ఫూర్తితో మిగిలిన జీవితాన్ని, ఆనందంగా, ధైర్యంగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఏపీడీ, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ, సైనిక సంక్షేమ అధికారి రజని, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల నాయకులు జె వెంకటేశ్వర్లు, కూరపాటి సుబ్బారావు, డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ సిహెచ్ చలమయ్య, న్యాయవాది సరళ దేవి, విశ్రాంత ప్రిన్సిపల్ ఐ.నరసింహం పాల్గొన్నారు. వద్ధుల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని వేడుకలలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించిన్నారు. విశిష్ట సేవలు అందించిన వద్ధులను సత్కరించారు. అర్హులైన పలువురు వద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- 9వ డివిజన్‌లో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైద్య, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొమ్మిదో డివిజన్ రాజీవ్ గహకల్ప 4వ లైన్‌లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య కోసం నగరంలో కొత్తగా ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కేంద్రాలలో ముగ్గురు వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు అర్బన్ హెల్త్ సెంటర్‌లలో 60 రకాల టెస్టులు. 170 రకాల మందులను ప్రజలకు అందిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తనను కలిస్తే ఆరోగ్యశ్రీ ద్వారా, ఇతర ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి వైద్య సేవలు అందేలా చూస్తామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వైద్య, విద్యారంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత చేస్తుందని తెలిపారు. చిన్నారుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని నాడు- నేడు ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా మౌలిక వసతులు కల్పించారన్నారు. ఈ ప్రాంతంలో పేద ప్రజలకు ఇళ్ల పట్టాలను అందించామని, గత ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. ఒక్క తొమ్మిదో డివిజన్లోని ఐదు కోట్ల అభివద్ధి పనులు చేశామని, మరొక రెండు కోట్లు అభివద్ధి పనులు త్వరలోనే చేపడతామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని బాలినేని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, డి ఎం హెచ్ ఓ రాజ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ వెన్నపూస శోభారాణి, వైసిపి నగర నాయకులు వెన్నపూస వెంకట్ రెడ్డి. కార్పొరేటర్లు తాటి కష్ణ లత శాండిల్య, గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, బెంగళూరు నరసయ్య, నాగం శేషయ్య, జడ వెంకటేష్ ప్రవీణ్ కుమార్, వైసిపి సిటీ కన్వీనర్ కట్టారి శంకర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, స్థానిక డివిజన్ అధ్యక్షుడు పూర్ణచందర్ రెడ్డి. బొమ్మినేని మురళి, బడుగు ఇందిరా పాల్గొన్నారు.